WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టె ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

PRGI: APTEL/26/A2367
జాతీయ తెలుగు దినపత్రిక
www.swarnasagaram.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 79 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శనివారం 11 ఏప్రిల్ 2026 | వెల : 2-00



## ప్రైవేట్ వర్సిటీలకు పచ్చజెండా



- 2016 చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం
- యూనివర్సిటీ ఏర్పాటుకి 50కి బదులు 10 ఎకరాలు చాలు
- కార్పస్ ఫండ్ రూ.15 కోట్ల నుంచి రూ.5 కోట్లకు కుదింపు
- మూడేళ్లలో రూ.250 కోట్లు పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేదు
- ఈ వర్సిటీల్లో ప్రభుత్వ కోటాలేమీ ఉండవు
- ఉన్నత విద్య రెగ్యులేటరీ కమిషన్ చట్టంలో సవరణలకు ఆమోదం
- కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి

**అమరావతి, స్వర్ణసాగరం**

రాష్ట్రంలో విద్య ప్రైవేటీకరణలో భాగంగా ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు నిబంధనలను సరళతరం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 2016 చట్ట సవరణ ఆర్డినెన్స్ జారీని ఆమోదిస్తూ సీఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశం నిర్ణయం తీసుకున్నట్లు సమాచార శాఖ మంత్రి కె.పార్థసారథి వెల్లడించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఏపీలో ప్రైవేట్ యూనివర్సిటీలు తక్కువగా ఉన్నాయని, వాటిని ప్రోత్సహించడంలో భాగంగా - మిగతా 2లో



## చర్చలపై ప్రతిష్టంభన!

- రెండు వర్గాలుగా విడిపోయిన ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులు
- నేడు ఇస్లామాబాద్ చర్చలకు వెళ్లాల్సిందేనంటున్న ఒక వర్గం
- లెబనాన్‌పై దాడులు ఆపితేనే చర్చలంటున్న మరో వర్గం
- పాకిస్తాన్‌కు బయలుదేరిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్
- ఇరుపక్షాలను స్వాగతించడానికి సిద్ధమైన పాక్ సర్కార్

5



## మోదీ పొలిటికల్ గేమ్

- ఎన్నికల్లో లబ్ధి కోసమే
- పార్లమెంట్ ప్రత్యేక భేటీ
- అమలు లేని రిజర్వేషన్ ఎందుకు?...
- 'ఏప్రిల్ 16 నుంచి 18వ తేదీ వరకు పార్లమెంట్ సమావేశాలు
- కానీ ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి అధికారిక ప్రతిపాదన రాలేదు.
- సీడబ్ల్యూసీ సమావేశంలో మల్లికార్జున ఖర్గే

5



## జస్టిస్ వర్మ రాజీనామా


- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు రాజీనామా లేఖ
- 'తీవ్రమైన ఆవేదన'తో తప్పుకుంటున్నానని వెల్లడి
- స్పీకర్ ఓం బిర్లా నియమించిన కమిటీకి మరో లేఖ
- విచారణలో పాల్గొంటే న్యాయ వ్యవస్థకు అపకారం చేసినట్లేనని స్పష్టీకరణ

## ఆరు నెలల్లోనే ఉమ్మడి పౌరస్మృతి

- పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వస్తే చొరబాట్లకు అడ్డుకట్ట
- మహిళలు, యువత, రైతులు, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం
- మహిళలకు నెలకు రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం
- ఉద్యోగాలు వచ్చేదాకా యువతకు నెలకు రూ.3 వేలు
- పూర్తిగా మహిళా పోలీసులతో 'దుర్గా సురక్ష స్క్వాడ్'ఏర్పాటు

బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

5





## సీమకు ఎప్పుడూ బాబు ద్రోహమే

- తెలంగాణ సీఎం రేవంత్‌తో కుమ్మక్కై రాయలసీమ లిఫ్ట్‌ను ఆపడం ద్రోహం
- ఎలాంటి పోరాటాలకైనా సిద్ధం కావాలి
- సాగునీరు అందిస్తే అమరావతి కంటే సెల్ఫ్ ఫైనాన్స్‌గా రాయలసీమ మారుతుంది
- రాయలసీమ ఎత్తిపోతల సాధన కోసం వైఎస్సార్‌సీపీ నేతల పిలుపు

**అనంతపురం/అమరావతి, స్వర్ణసాగరం**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జరిగిన చీకటి ఒప్పందంలో భాగంగా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ఆపేయడంపై వైఎస్సార్‌సీపీ నేతలు ఉద్యమబాట పట్టారు. పోతిరెడ్డిపాడులో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఆపై తిరుపతి, కడపలో సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలోనే శుక్రవారం అనంతపురంలో 'రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు--సమాలోచన' - మిగతా 2లో

## బాబు సర్కార్ దగాపై అంగన్‌వాడీల ఉద్యమబాట



- హామీల అమలు కోసం 23న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు
- వేతనాల పెంపు సహా డిమాండ్లన్నీ పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె
- చంద్రబాబు నమ్మించి మోసం చేశారు
- అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా హామీలు అమలు చేయలేదు..
- నిప్పులు చెరిగిన అంగన్‌వాడీ యూనియన్ నాయకులు

**అమరావతి, స్వర్ణసాగరం**

వేతనాల పెంపుతో పాటు ఇతర డిమాండ్ల పరిష్కారానికి అంగన్‌వాడీలు మరోసారి పోరాటానికి సిద్ధమయ్యారు. ఈ నెల 23న రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ధర్నాలు చేపట్టి.. చంద్రబాబు సర్కార్ మోసాన్ని ఎండగడతామని వెల్లడించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూలకు చెందిన అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర నాయకులు శుక్రవారం విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఉపాధ్యక్షురాలు సుప్రజ మాట్లాడుతూ.. చంద్రబాబు తమను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఆగ్రహం - మిగతా 2లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/13906



# చర్చలపై ప్రతిష్టంభన!

స్వర్ణసాగరం ఇస్లామాబాద్



పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించి, శాంతిని సాధించడమే ధ్యేయంగా శనివారం పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరగాల్సిన చర్చలపై ప్రతిష్టంభన నెలకొంది. చర్చల విషయంలో ఇరాన్ ప్రభుత్వంలో అంతర్గతంగా విభేదాలు తలెత్తినట్లు సమాచారం. ఇరాన్ ప్రతినిధులు రెండు వర్గాలుగా విడిపోయారు. తమ వాదన నుంచి వెనక్కి తగ్గడం లేదు. శాంతి చర్చలకు తప్పనిసరిగా హాజరు కావాలని ఒకవర్గం పట్టుబడుతుండగా, మరో వర్గం అందుకు ససేమిరా ఒప్పుకోవడం లేదు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే చర్చలంటూ మెలిక పెడుతోంది. మొత్తానికి శాంతి చర్చలకు ఇరాన్ హాజరవుతుందా? లేదా? అనేది అనుమానంగానే మారింది. శుక్రవారం రాత్రి వరకూ ఎటూ తేల్చుకోకపోవడం గమనార్హం. మరోవైపు చర్చలకు అమెరికా సిద్ధమవుతోంది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ శుక్రవారం ఇస్లామాబాద్‌కు బయలుదేరారు. చర్చలు సానుకూలంగా, ఫలప్రదంగా జరుగుతాయని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. శాంతి చర్చల పట్ల ఇరానియన్లకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే స్నేహహస్తం అందిస్తామని తెలిపారు. ఒకవేళ వారు తమతో ఆడుకోవాలని చూస్తే తదుపరి పరిణామాలు మరోలా ఉంటాయని తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించినట్లు పేర్కొన్నారు. చర్చల విషయంలో ట్రంప్ కొన్ని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారని వాన్స్ వెల్లడించారు.

**రెండు అంశాలు పరిష్కారమైతేనే...**

ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న శాంతి చర్చల నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నగరంలో రెడ్ అలర్ట్ ప్రకటించారు. 10 వేల మందికిపైగా భద్రతా సిబ్బంది మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బహుళ అంచెల రక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేశారు. ఈ చర్చలను పాక్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. అయితే, ఇరాన్ ప్రతినిధి బృందం రాకపై అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు.
లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆగకపోతే ఇస్లామాబాద్ చర్చల నుంచి పూర్తిగా వైదొలుగుతామని టెహ్రాన్ హెచ్చరించినట్లు ఇరాన్ అధికారిక తస్నిమ్ వార్తా సంస్థ వెల్లడించింది. పరస్పరం అంగీకరించిన రెండు అంశాలు ఇప్పటికీ అమలు కాలేదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘెర్ ఘలిబాఫ్ శుక్రవారం విమర్శించారు. లెబనాన్‌లో కాల్పుల విరమణ పాటించడం లేదని, ఇరాన్‌కు సంబంధించిన కొన్ని ఆస్తులను ఇప్పటికీ విడుదల చేయలేదని తప్పుపట్టారు. శాంతి చర్చలు ప్రారంభం కావాలంటే ఈ రెండు అంశాలు అమల్లోకి రావాల్సిందేనని తేల్చిచెప్పారు. ఈ మేరకు శుక్రవారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. ఇరాన్ నుంచి పది మందితో కూడిన ప్రతినిధి బృందం చర్చలకు రాబోతోందని పాకిస్తాన్‌లోని ఇరాన్ రాయబారి రెజా అమీర్ మొఘదామ్ గురువారం నిర్ధారించారు. కానీ, వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉండడం గమనార్హం. అయితే, ఇరాన్ ప్రతినిధి బృందం రాకను ఉద్దేశపూర్వకంగానే రహస్యంగా ఉంచారని, వారి కోసం పాక్ ప్రభుత్వం ప్రత్యేకంగా సెక్యూరిటీ కారిడార్‌ను ఏర్పాటు చేసిందని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది.

**దాడులు జరుగుతుండగానే చర్చలా?**

లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగించడం ప్రాథమిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమే అవుతుందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్పష్టంచేశారు. ఒకవైపు దాడులు కొనసాగుతుండగానే మరోవైపు చర్చలు జరపడం అర్థంపర్థం లేని పని అంటూ తేల్చేశారు. ఇదిలా ఉండగా, ఇస్లామాబాద్‌లో చర్చలకు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. ఇరుపక్షాలను స్వాగతించడానికి పాక్ సర్కార్ సిద్ధమయ్యింది. చర్చల కోసం వచ్చే ప్రతినిధులకు, విలేకరులకు 'వీసా ఆన్ అరైవల్'కింద వీసాలు ఇవ్వనున్నట్లు పాక్ ఉప ప్రధానమంత్రి ఇషాఖ్ దార్ శుక్రవారం తెలిపారు.

**పాక్ మంత్రికి మునీర్ మందలింపు**

మానవాళికి శాపం ఇజ్రాయెల్, అదొక దయ్యం, క్యాన్సర్ అంటూ దూషించిన పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా అసిఫ్‌ను ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ తీవ్రంగా మందలించారు. ఆయనపై పెద్ద ఎత్తున కేకలు వేసినట్లు తెలిసింది. బాధ్యత లేకుండా వ్యవహరించడం ఏమిటని మండిపడినట్లు సమాచారం. ఇజ్రాయె ల్‌ను దూషిస్తూ సోషల్ మీడియాలో చేసిన పోస్టును ఖవాజా అసిఫ్ తర్వాత తొలగించారు.

# ఆరు నెలల్లోనే ఉమ్మడి పౌరస్మృతి

స్వర్ణసాగరం కోల్‌కతా

పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోనే ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) అమలు చేస్తామని బీజేపీ ప్రకటించింది. పొరుగుదేశాల నుంచి చొరబాట్లకు పూర్తిగా అడ్డుకట్ట వేస్తామని స్పష్టంచేసింది. రాష్ట్రంలో ప్రధానంగా మహిళలు, యువత, రైతులు, ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించింది. వారి కోసం సంక్షేమ పథకాలను విస్తరింపజేస్తామని హామీ ఇచ్చింది. బెంగాల్‌లో బీజేపీ మేనిఫెస్టో 'సంకల్ప పత్ర'ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా శుక్రవారం విడుదల చేశారు. సోనార్ బంగ్లా(బంగారు బెంగాల్)కు ఇదొక రోడ్ మ్యాప్ అని ఆయన అభివరి?ణంచారు. అవినీతి, రాజకీయ హింస, చొరబాట్లు, నిరుద్యోగ సమస్యకు ఈ అసెంబ్లీ ఎన్నికలు ఒక రెఫరెండమ్ అని తేల్చిచెప్పారు.

**మహిళలకు ఉచిత ప్రయాణం**

రాష్ట్ర సరిహద్దుల్లో భద్రతను పటిష్టం చేస్తామని బీజేపీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూముల్లో తిష్టవేసిన ఆక్రమణదారులను, చొరబాటుదార్లను అక్కడి నుంచి వెళ్లగొడతామని పేర్కొన్నారు. ఆయా భూములకు విముక్తి కల్పిస్తామని తెలిపారు. ప్రజా రవాణా సంస్థ వాహనాల్లో మహిళల ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు రూ.15,000 చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.
అధికార పార్టీ అవినీతి వ్యవహారాలు, ఉపాధ్యాయ నియామకాల్లో కుంభకోణం వల్ల ఉద్యోగాలు కోల్పోయినవారికి ఐదేళ్లపాటు వయసు సడలింపు ఇస్తామని చెప్పారు. ఉద్యోగాలను పారదర్శకంగా, నైపుణ్యాల ఆధారంగా భర్తీ చేస్తామని స్పష్టంచేశారు. అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లోనే ఉద్యోగుల కోసం ఏడో వేతన సవరణ సంఘం సిఫార్సులు అమలు చేస్తామని వెల్లడించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు ఏటా రూ.9,000 చొప్పున అందజేస్తామని పేర్కొన్నారు.

**చేపలు, గుడ్లపై నిషేధం ఉండదు: అమిత్ షా**

బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాలీ బిడ్డనే పశ్చిమ బెంగాల్‌కు ముఖ్యమంత్రిని చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. బీజేపీకి అధికారం అప్పగిస్తే చేపలు, గుడ్లపై నిషేధం విధిస్తారంటూ కొందరు దు?రష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అలాంటి నిషేధం ఉండదని స్పష్టంచేశారు.

**బీజేపీ సంకల్ప పత్రలో కీలకాంశాలు..**

బెంగాల్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమలు కోసం చట్టం. అక్రమ వలసలపై కఠిన చర్యలు. పశువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట.
ప్రజలు తమకు నచ్చిన మతాన్ని స్వేచ్ఛగా ఆచరించేలా చట్టం.
మహిళలకు ప్రతినెలా రూ.3,000 చొప్పున ఆర్థిక సాయం. వారి సాధికారతకు చేయూత.
పోలీసు శాఖలో ప్రత్యేకంగా మహిళా బెటాలియన్ 'దుర్గా సురక్ష స్క్వాడ్'ఏర్పాటు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు.
కోటి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించేదాకా నెలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సాయం.
ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కరువు భత్యం కేంద్ర రేట్లకు అనుగుణంగా మార్పు. ఏడో వేతన కమిషన్ సిఫార్సుల అమలు.
15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలు, దిగజారిన శాంతి భద్రతలపై శ్వేతపత్రం విడుదల.
కట్ మనీ(చట్టవిరుద్ధమైన కమిషన్లు/లంచాలు) సంస్కృతికి చరమగీతం. సిండికేట్ వ్యవస్థ అంతం.
ఆయుష్మాన్ భారత్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు బెంగాల్‌లోనూ అమలు. ఉత్తర బెంగాల్ జిల్లాల్లో ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎం, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ ఏర్పాటు.
వరి, బంగాళదుంప, మామిడి పండించే రైతులకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక ప్రోత్సాహకాలు. పంటలకు గిట్టుబాటు ధరలు.
రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లోకి కుర్మాలీ, రాజ్‌బన్షీ భాషలు.
అత్యున్నత పారిశ్రామిక హబ్‌గా బెంగాల్ అభివృద్ధి.
అతిపెద్ద చేపల ఎగుమతి కేంద్రం ఏర్పాటు.
పాత తేయాకు తోటల పునరుద్ధరణ. డార్జిలింగ్ తేయాకుకు గ్లోబల్ బ్రాండ్ గుర్తింపు లభించేలా చర్యలు. జనపనార పరిశ్రమ ఆధునీకరణ.
రాష్ట్రంలో వందేమాతరం మ్యూజియం నిర్మాణం.

# రూ.1,856 కోట్ల నిఘా డ్రోన్ కనిపించుట లేదు

ఇరాన్‌పై యుద్ధంలో అమెరికాకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. నావికాదళానికి చెందిన అత్యంత ఖరీదైన నిఘా డ్రోన్‌ను అగ్రరాజ్యం కోల్పోయినట్టు సమాచారం. గురువారం హార్మూజ్ జలసంధి సమీపంలో గగనతలంలో సీక్రెట్ మిషన్ సందర్భంగా ఉదంతం చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. ఎంక్యూ--4సీ ట్రైటాన్‌గా పిలిచే ఈ డ్రోన్ ఖరీదు ఏకంగా 20 కోట్ల డాలర్లు (రూ.1,856 కోట్లు) కావడం గమనార్హం. రాడార్ల నుంచి హఠాత్తుగా అదృశ్యం కావడం సంచలనాత్మకంగా మారింది. ప్రస్తుతానికి కనిపించడం లేదు. ఎంక్యూ--4సీ ప్రమాదవశాత్తూ డ్రోన్ కూలిపోయిందా? లేక ఇరాన్ సైన్యం కూల్చివేసిందా? అనేది నిర్ధారణ కాలేదు. ఈ నిఘా డ్రోన్‌ను 2018లో అమెరికా సైన్యంలో ప్రవేశపెట్టారు. యుద్ధంలో కోల్పోవడం ఇదే మొదటిసారి. పశ్చిమాసియా యుద్ధంలో అమెరికా ఇప్పటికే భారీగా నష్టపోయింది. ఎఫ్--15ఇ, ఎ--10 వంటి ఆధునిక యుద్ధ విమానాలు నేలకూలాయి. ఎంక్యూ--4సీను కోల్పోవడంతో ఆ నష్టం మరింత పెరుగుతోంది. తొమ్మిది ఎంక్యూ--9 రీపర్ డ్రోన్లను కూడా అమెరికా నష్టపోయింది. మొత్తానికి పశ్చిమాసియా యుద్ధం అమెరికాకు అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిపోయింది. ఎంక్యూ--4సీ డ్రోన్ ఆచూకీ కోసం అమెరికా సైన్యం గాలిస్తున్నప్పటికీ ఆశించిన ఫలితం కనిపించడం లేదు. హార్మూజ్ జలసంధిపై మూడు గంటల మిషన్ తర్వాత ఈ డ్రోన్ ఇటలీ దేశం సిగోనెల్లాలోని తన స్థావరానికి తిరిగి వస్తుండగా కనిపించకుండా పోయింది. అదృశ్యమయ్యే ముందు అత్యంత వేగంగా కిందికి దిగినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ డేటా చూపుతోంది. కేవలం కొన్ని సెకండ్ల వ్యవధిలోనే 50 వేల అడుగుల ఎత్తు నుంచి 10 వేల అడుగుల ఎత్తుకు దిగినట్లు చెబుతోంది. అత్యంత అధునాతనమైన మానవరహిత నిఘా డ్రోన్లలో ఒకటైన ఎంక్యూ--4సీ ట్రైటాన్ తొలుత సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించి ఆకస్మికంగా ఇరాన్ వైపు మళ్లింది. రాడార్ నుంచి అదృశ్యమయ్యే ముందు 7700 అనే కోడ్‌ను పంపించింది. ఇది ఒక అత్యవసర సంకేతం. అయితే, ఆ అత్యవసర పరిస్థితి ఏమిటన్నదానిపై ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. అసలు హార్మూజ్ గగనతలంలోకి నిఘా డ్రోన్ ఎందుకు వెళ్లిందన్నది తెలియరాలేదు. పర్షియల్ గల్ఫ్ చుట్టుపక్కల పర్యవేక్షణ కోసం అమెరికా నావికాదళం గత నెల రోజులుగా ఎంక్యూ--4సీ ట్రైటాన్‌ను ఉపయోగిస్తోంది.
కాల్పుల విరమణ ఒప్పందానికి ఒకరోజు ముందు ఈ నెల 7వ తేదీన ఈ డ్రోన్ ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్‌పై చక్కర్లు కొట్టిందని చెబుతున్నారు. గతవారం ఎఫ్--15ఇ ఫైటర్ జెట్‌ను ఇరాన్ కూల్చివేసిన తర్వాత సహాయక చర్యల్లో డ్రోన్ పాలుపంచుకుంది. ఇది సాధారణ డ్రోన్ కాదు. సుదీర్ఘ కాలంపాటు సముద్ర నిఘా, పర్యవేక్షణ కోసం రూపొందించారు. 24 గంటలపాటు గాల్లో ఆగకుండా ఎగరగలదు. అమెరికా సైన్యానికి తురుపుముక్క లాంటి డ్రోన్ అదృశ్యం కావడం, ఇప్పటికీ ఆచూకీ లేకపోవడం మిస్టరీగా మారింది.

## మోదీ పొలిటికల్ గేమ్

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశంపై కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సుదీర్ఘ కాలం మౌనంగా ఉండి, ఇప్పుడు అకస్మాత్తుగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడం వెనుక కేవలం ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలనే కుతంత్రం దాగి ఉందని మండిపడ్డారు. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం (సీడబ్ల్యూసీ)లో ఆయన ప్రారంకోపన్యాసం చేశారు. కేంద్రం వైఖరిని ఎండగట్టారు. సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జ్ కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు, కీలక నేతలు ప్రియాంకా గాంధీ, జైరాం రమేష్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బఘేల్ పాల్గొన్నారు.

**అమలు లేని రిజర్వేషన్ ఎందుకు?...**

'ఏప్రిల్ 16 నుంచి 18వ తేదీ వరకు పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. కానీ ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి అధికారిక ప్రతిపాదన రాలేదు. ప్రధాని రాసే వ్యాసాలు చదివి కొన్ని విషయాలు తెలుసుకోవాల్సి వస్తోంది. మాకు అందిన సమాచారం ప్రకారం.. ఈ రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. కేవలం ఈ ఎన్నికల్లో లబ్ధి కోసమే ఈ బిల్లును తెస్తున్నారు'అని ఖర్గే విమర్శించారు.

**డీలిమిటేషన్ వెనుక కుట్ర...**

లోక్‌సభ సీట్లను 543 నుంచి 816కు పెంచాలన్న ప్రతిపాదనపై ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు సంబంధించి ప్రభుత్వం ముందుకు తెచ్చిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ తీవ్ర విపరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు. 'డీ లిమిటేషన్ ప్రతిపాదన అత్యంత ప్రమాదకరమైంది. దీనిపై లోతైన చర్చ జరగాలి. బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో ఎంపీలు బిజీగా ఉన్న సమయంలో సమావేశాలు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం నిబంధనల ఉల్లంఘనే. ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించడం లేదు. అది హోంశాఖ కింద పనిచేసే ఒక విభాగంలా మారిపోయింది. అందుకే ఈ కోడ్ ఉల్లంఘనలను వారు పట్టించుకుంటారని మేం ఆశించడం లేదు'అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

**హైదరాబాద్ సీడబ్ల్యూసీలో తీర్మానం చేశాం**

మహిళా సాధికారత విషయంలో తమకు ఎవరి సరి?టఫికెట్లు అవసరం లేదని ఖర్గే స్పష్టం చేశారు. 'స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చొరవతో తెచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణల వల్లే నేడు స్థానిక సంస్థల్లో 14.5 లక్షల మంది మహిళలు ప్రతినిధులుగా ఉన్నారు. 2023లోనే ఈ బిల్లుపై మేం హైదరాబాద్ సీడబ్ల్యూసీలో తీర్మానం చేశాం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అనేకసార్లు ప్రధానికి లేఖలు రాశారు. జనగణన, డీ లిమిటేషన్ పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే రిజర్వేషన్లు అమలు చేయాలి'అని డిమాండ్ చేశారు. పశ్చిమ ఆసియా సంక్షోభం వల్ల తలెత్తిన ఆర్థిక ఒత్తిడిపై విపక్షాలతో కలిసి ఉమ్మడి వ్యూహంతో ముందుకు వెళ్తాం'అని ఖర్గే వెల్లడించారు.

**వచ్చే వారం ప్రతిపక్ష నేతలతో ఖర్గే భేటీ**

ప్రభుత్వం తలపెట్టిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహంపై చర్చించేందుకు ప్రతిపక్ష నేతలతో సమావేశం జరపనున్నట్లు కాంగ్రెస్ శుక్రవారం తెలిపింది. మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి కాకుండా నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ అంశాన్ని ఈ సమావేశాల్లో చర్చించనున్నట్లు ప్రభుత్వం చెబుతోందని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ చెప్పారు. అయితే, ఇందుకు సమాచారాన్ని ప్రభుత్వం ఇంతవరకు ప్రతిపక్షాలకు అందజేయలేదని ఆరోపించారు. ఈ నెల 15వ తేదీన కాంగ్రెస్ చీఫ్ ఖర్గేఅధ్యక్షతన ప్రతిపక్ష పార్టీల నేతలతో సమావేశం జరుగుతుందన్నారు.

## జస్టిస్ వర్మ రాజీనామా

స్వర్ణసాగరం న్యూఢిల్లీ/అలహాబాద్

అభిశంసన ప్రక్రియను ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ(57) తన పదవికి రాజీనామా చేశారు. గత సంవత్సరం ఢిల్లీలోని నివాసంలో ఆయన నోట్ల కట్టలతో దొరికిపోయిన సంగతి తెలిసిందే. పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలున్న జస్టిస్ వర్మను పదవి నుంచి తొలగించడానికి పార్లమెంట్‌లో అభిశంసన ప్రక్రియను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో హఠాత్తుగా రాజీనామా చేయడం సంచలనాత్మకంగా మారింది. గురువారం తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మకు పంపించారు. 'తీవ్రమైన ఆవేదన'తో తక్షణమే రాజీనామా చేస్తున్నానని, ఇన్నాళ్లూ న్యాయమూర్తిగా సేవలందించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని లేఖలో పేర్కొన్నారు. న్యాయమూర్తి పదవికి జస్టిస్ వర్మ రాజీనామా సమరి?పంచడంతో ఆయనపై లోక్‌సభ ప్రారంభించిన అభిశంసన చర్యలు నిష్ఫలమైనట్లేనని అధికారులు శుక్రవారం తెలిపారు. వాస్తవానికి ఆయన పదవీ కాలం 2031 జనవరి 5 దాకా ఉంది. పార్లమెంట్ తనపై వేటు వేసేదాకా ఆగకుండా ముందుగానే పదవి నుంచి తప్పుకున్నారు. లోక్‌సభ నియమించిన కమిటీ నేతృత్వంలో జరుగుతున్న విచారణ ప్రక్రియ నుంచి సైతం వైదొలిగినట్లేనని చెబుతున్నారు.

**రెండుసార్లు ఎదురుదెబ్బ**

జస్టిస్ వర్మ గత ఏడాది ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. 2025 మార్చి 14న రాత్రి 11.35 గంటల సమయంలో ఆయన అధికారిక నివాసంలో అగ్ని?నప్రమాదం జరిగింది. అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగారు. జస్టిస్ వర్మ ఇంట్లో మంటలు ఆర్పుతుండగా ఒక గదిలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు లభించాయి. కొన్ని కాలిపోయిన స్థితిలో కనిపించాయి. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు హైకోర్టు అధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ ఉదంతంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. వివరణ ఇవ్వాలని జస్టిస్ వర్మను సీజేఐ ఆదేశించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. నోట్ల కట్టలతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు.
సుప్రీంకోర్టు ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. న్యాయపరమైన విధులు అతడికి అప్పగించవద్దని ఆదేశించింది. జస్టిస్ వర్మ తప్పుచేసినట్లుగా సుప్రీంకోర్టు నియమించిన అంతర్గత దర్యాప్తు కమిటీ తేల్చింది. పదవి నుంచి తొలగించాలని సిఫార్సు చేసింది. కానీ, పదవి నుంచి తప్పుకోవడానికి నిరాకరించారు. రాజీనామా చేసే ప్రసక్తే లేదన్నారు. దాంతో అతడిపై అభిశంసన చర్యలు ప్రారంభించాలంటూ ప్రభుత్వానికి సీజేఐ విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు అంతర్గత దర్యాప్తు కమిటీ నివేదికను కొట్టివేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన జస్టిస్ వర్మకు ఎదురుదెబ్బ తగిలింది. అతడి పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. అభిశంసన చర్యలు ప్రారంభిస్తూ గత ఏడాది ఆగస్టు 12న లోక్‌సభలో ఒక తీర్మానం ఆమోదించారు.
అవినీతి ఆరోపణలపై దర్యాప్తు కోసం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఏర్పాటును సవాలు చేస్తూ జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఏడాది జనవరి 16న పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. పార్లమెంటరీ కార్యకలాపాలకు ఆటంకం కలిగించడానికి చట్టంలోని నిబంధనను ఆయుధంగా ఉపయోగించరాదని తేల్చిచెప్పింది. దాంతో అభిశంసనకు అడ్డంకులు తొలగిపోయాయి. ఘోర పరాభవం తప్పదని తేలడంతో జస్టిస్ వర్మ రాజీనామా చేశారు. తనపై నిందలు వేస్తూ జరుగుతున్న ప్రచారానికి బాధితుడిగా మారానని పేర్కొంటూ జస్టిస్ వర్మ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నియమించిన విచారణ కమిటీకి లేఖ రాశారు. అందులో తన ఆవేదనను వ్యక్తం చేశారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రైవేట్ వర్సిటీలకు పచ్చజెండా



-మొదటిపేజీ తరువాయి

నిబంధనలను సరళతరం చేసినట్లు మంత్రి తెలిపారు. 2016 చట్టం ప్రకారం యూనివర్సిటీ ఏర్పాటుకు కనీసం 50 ఎకరాలు అవసరం కాగా దీన్ని 10 ఎకరాలకు తగ్గించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు చెప్పారు. వర్సిటీల కార్పస్ ఫండ్ రూ.15 కోట్లు నుంచి రూ.5 కోట్లకు తగ్గించామన్నారు. యూనివర్శిటీ ఏర్పాటుకు మూడేళ్లలో రూ.250 కోట్లు పెట్టుబడి పెట్టాలనే నిబంధనను సైతం సడలించినట్లు తెలిపారు. మూడేళ్లలో రూ.250 కోట్లు పెట్టుబడులు పెట్టకుంటే ప్రైవేట్ యూనివర్సిటీని అధికారులు, విలేకరులు బ్లాక్ మెయిల్ చేస్తారని, అందువల్ల ఈ నిబంధనను సడలించినట్లు మంత్రి చెప్పారు. నిబంధనల సడలింపుతో ప్రైవేట్ వర్సిటీలు నిర్భయంగా, పారదర్శకంగా వ్యాపారం చేసుకునే వెసులుబాటు కలుగుతుందని మంత్రి తెలిపారు. ప్రైవేట్ యూనివర్సిటీల్లో ప్రభుత్వ కోటాలేమీ ఉండవని మంత్రి స్పష్టం చేశారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న మరికొన్ని నిర్ణయాలు ఇలా..

‘ ఏపీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్ 2025 తుది గెజిట్‌కు ఆమోదం. 1975 రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నాలుగు జోన్లు ఉండగా ఇప్పుడు ఆరు జోన్లు కానున్నాయి. ఉద్యోగ నియామకాలకు సంబంధించి స్థానికత తదితరాలు గతేడాది డిసెంబర్ నుంచి అమల్లోకి రానున్నాయి.

‘ ప్రభుత్వ భూమి ధరల నిర్ధారణకు సంబంధించి ఏపీ ల్యాండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఏపీఎల్ఎంఏ) ద్వారా ప్రతిపాదనలను పరిశీలించిన తరువాత సీసీఎల్ఏ ద్వారా ప్రభుత్వానికి సమర్పిస్తే ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుంది. ఈమేరకు సంబంధిత జీవోలో సవరణలకు ఆమోదం.

‘ పట్టా భూములు మంజూరు చేసిన తేదీ నుంచి పదేళ్ల తరువాత వాటిపై హక్కులు కల్పిస్తూ గతంలో జారీ చేసిన జీవోలో సవరణలు. రెండేళ్లకే హక్కులు కల్పించేందుకు ఆమోదం.

‘ 22 ఏ నిషేధిత జాబితాలోని ఆస్తుల రెగ్యులరైజ్‌కు దరఖాస్తు గడువు ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరు వరకు పొడిగింపు.

‘ రాష్ట్రంలో వారసత్వ సంపద కేంద్రాల నిర్వహణ ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులకు అప్పగించేందుకు ఆమోదం. 'అడాప్ట్ ఏ మాన్యుమెంట్' పాలసీ'కి ఆమోదం.

‘ ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ యాక్ట్ 2019 సవరించి ఆర్డినెన్స్ జారీకి ఆమోదం. కమిషన్‌కు బదులు ఉన్నత విద్య ఫీజు నిర్ధారణ కమిటీ ఏర్పాటు.

‘ ఏపీ డిస్కమ్‌ల నుంచి 11 కేవీ వ్యవసాయ ఫీడర్ ఆస్తులు (11 కేవీ లైన్లు, డీటీఆర్‌లు, ఎల్‌టీ లైన్లు) దశలవారీగా ఏపీ రూరల్ అగ్రికల్చర్ పవర్ లిమిటెడ్‌కు బదిలీ చేసేందుకు ఆమోదం.

‘ ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.2,000 కోట్ల ప్రత్యేక రుణం పొందేందుకు ప్రభుత్వ హామీకి ఆమోదం.

‘ విశాఖలో సింధు బ్యాడ్మింటన్ అకాడమీ, స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణ గడువు 2027 జూన్ వరకు పొడిగించేందుకు ఆమోదం.

‘ విశాఖలో అదానీ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి సేల్ అగ్రిమెంట్‌కు బదులు సేల్‌డీడ్‌గా పరిగణించేందుకు ఆమోదం.

‘ ఇంజినీర్ల మధ్య సీనియారిటీ వివాదాల పరిష్కారం, పరిపాలనా అవసరాలు తీర్చేందుకు 58 మంది అర్హులైన డిప్యూటీ ఈఈలకు అడ్‌హాక్ పదోన్నతిపై ఈఈలుగా గుర్తించేందుకు ఆమోదం.

‘ ఏపీఐఐసీకి గతంలో ఉచితంగా కేటాయించిన 11,039 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించి ఎకరాకు రూ.14 లక్షల చొప్పున ఏపీఐఐసీ మొత్తం రూ.1,545.46 కోట్లు ప్రభుత్వానికి చెల్లించేందుకు ఆమోదం.

‘ ప్రభుత్వ శాఖల్లో ప్రీపెయిడ్ స్మార్ట్ మీటరింగ్ అమలుకు సవరించిన విధివిధానాలతో జారీ చేసిన ఉత్తర్వులకు ఆమోదం. దీనిద్వారా జీఎస్‌డీపీలో 0.42 శాతం అదనంగా ప్రభుత్వానికి అప్పు చేసే అవకాశం.

‘ ఇటీవల ఎస్ఐపీబీలో తీసుకున్న పలు నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం

# వారాలకు వారాలు.. వాకిట్లో ఎదురుచూపులు!

స్వర్ణసాగరం అమరావతి



రాష్ట్రంలో వంట గ్యాస్ సంక్షోభం సామాన్య గృహ వినియోగదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గ్యాస్ బుకింగ్ చేసి వారాలు గడుస్తున్నా డెలివరీ చేయకపోవడంతో నిత్యం ఏజెన్సీల చుట్టూ ప్రదక్షిణ చేయాల్సి వస్తోంది. క్షేత్ర స్థాయిలో ఓటీపీ సమస్య వినియోగదారులను ముప్పుతిప్పలు పెడుతోంది. ఫలితంగా గ్యాస్ లోడ్ల కోసం సామాన్యులు ఆశగా ఎదురుచూడాల్సిన దుస్థితి దాపురించింది. మరోవైపు వాణిజ్య గ్యాస్ కొరత హోటల్ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఫలితంగా హోటళ్లు, చిరు వ్యాపారులు బ్లాక్ మార్కెట్‌లో 14.2 కిలోల సిలిండర్‌ను రూ.2వేలు, 19 కిలోల వాణిజ్య సిలిండర్‌ను రూ.4 వేలు పెట్టి అధికరేట్లకు కొనుగోలు చేస్తున్న పరిస్థితి. ఈ ఆర్థిక భారాన్ని పూడ్చుకునేందుకు వ్యాపారులు టిఫిన్లు, కర్రీలపై రూ.10 చొప్పున పెంచి విక్రయిస్తున్నారు. దీంతో రోజువారీ కూలి పనులు చేసుకునే బడుగు జీవులకు నెలకొచ్చే స్వల్ప ఆదాయంలో రూ.2వేల నుంచి రూ.3 వేల వరకూ చిల్లుపడుతోంది. వెరసి సామాన్య ప్రజలు ఇంటిలోవంట చేసుకోలేక.. బయట అధిక రేట్లకు కొని, తినలేక నరకయాతన అనుభవిస్తున్నారు.

రాష్ట్రంలో గ్యాస్ బుకింగ్స్ బ్యాక్ లాగ్స్ మూడు వారాలకు పైనే ఉంటున్నాయి. అంటే, బుకింగ్ చేసుకున్న 10 నుంచి 21 రోజుల తర్వాత కూడా డెలివరీ అవుతుందన్న గ్యారెంటీ లేదు. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలోనే గ్యాస్ ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రోజుకు 4 వేల టన్నుల గ్యాస్ అవసరం కాగా మూడున్నర రోజులకు మించి నిల్వలు ఉండట్లేదు.

రోజువారీ బుకింగ్‌లతో పోలిస్తే డెలివరీలు పెంచామని ప్రభుత్వం కాకిలెక్కలు చెబుతోంది. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు సైతం గ్యాస్ సరఫరాలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. విద్యార్థులు, వృద్ధులు, చిన్నారులకు పెట్టే ఆహారంలో మెనూలు కుదించడంతో కడుపునిండా తిండి దొరకట్లేదు. ఇక సింగిల్ సిలిండర్ ఉన్న వినియోగదారుల పరిస్థితి దయనీయంగా మారింది.

**బ్లాక్ మార్కెట్ దందా**

దేశవ్యాప్తంగా గ్యాస్ డెలివరీలో పారదర్శకత కోసం తీసుకొచ్చిన ఓటీపీ విధానం ఏపీలో ఘోరంగా విఫలమైంది. గ్యాస్ బుక్ చేసుకున్న వారికి రోజులు గడిచినా ఓటీపీలు రాకపోవడంతో గ్యాస్ కోసం నిరీక్షణ తప్పడం లేదు. ఇక స్థానిక అధికారులు కొందరు దగ్గరుండి ఓటీపీ లేకుండా గ్యాస్ పంపిణీ చేస్తున్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అధికార పార్టీ అనుకూల ఏజెన్సీలు, కొందరు ప్రజా ప్రతినిధులు గ్యాస్‌ను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ జేబులు నింపుకోవడం సమస్యకు మరోకోణం. ఇక్కడ ఓటీపీతో పాటు ఈ--కేవైసీ సమస్య జటిలంగా మారింది. ప్రభుత్వం 90 శాతానికిపైగా ఈ--కేవైసీ చేశామని ఆర్భాటంగా ప్రకటిస్తే.. గ్యాస్ ఏజెన్సీల అసోసియేషన్ 75 శాతం మాత్రమే ఈ--కేవైసీ పూర్తయినట్టు చెప్పడం గమనార్హం.

రాష్ట్రంలో 1.61 కోట్ల గృహ వినియోగ గ్యాస్ ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయి. నెలకు సగటున 84 లక్షల వరకు గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేసేవారు. ఇప్పుడు అది కాస్త పడిపోయింది. ఈ క్రమంలో ప్రభుత్వం వినియోగదారులను పైప్డ్ నేచ్యురల్ గ్యాస్ (పీఎన్జీ)కు మారాలని ఉచిత సలహా ఇస్తోంది. వాస్తవానికి 3 లక్షల పీఎన్జీ కనెక్షన్ల సామర్థ్యం ఉన్న నెట్‌వర్క్‌లో కేవలం 65 వేల కనెక్షన్లు మాత్రమే వినియోగంలో ఉన్నాయి.

అధిక డిపాజిట్లు, నెలవారీ బిల్లు కట్టాల్సి రావడంతో ఇది సామాన్యులకు భారంగా మారుతోంది. అందుకే పెద్దగా ఇష్టపడట్లేదు. కానీ, ప్రభుత్వం మాత్రం బలవంతంగా 6 నెలల్లో 10 లక్షల పీఎన్జీ కనెక్షన్లు ఇవ్వాలనే లక్ష్యంతో.. ఎల్పీజీ సరఫరాలను కావాలనే జాప్యం చేస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. 1.61 కోట్ల ఎల్పీజీ కనెక్షన్లలో కనీసం 2 శాతం కూడా లేని పీఎన్జీకి విస్తృత ప్రచారం చేస్తూ ప్రభుత్వం పబ్బం గడుపుకోవడం విస్తుగొలుపుతోంది.

**దీపం--2.0లో లబ్ధిదారులకు ఖేదం**

చంద్రబాబు ప్రభుత్వం సామాన్యులను మోసం చేయడమే అజెండాగా పాలన సాగిస్తోంది. ముఖ్యంగా దీపం.--2.0 పథకంలో మహిళలను తీవ్రంగా వంచించింది. ఏపీలో 1.48 కోట్ల రైస్ కార్డుదారులు ఉన్నారు. వీళ్లందరూ అల్పాదాయ, పేద వర్గాలే. ఇక్కడ 1.61 కోట్ల ఎల్పీజీ గృహ కనెక్షన్లలో పేదలే ఎక్కువగా గ్యాస్ వినియోగిస్తున్నారు. కానీ, చంద్రబాబు మాత్రం ఏటా 85--90 లక్షల మందికి మాత్రమే ఉచిత గ్యాస్ ఇచ్చి చేతులు దులుపుకుంటోంది. దాదాపు 60 లక్షల మందికిపైగా లబ్ధిదారులకు ఎగనామం పెడుతోంది.

## ఏపీ న్యాయవాదుల క్రికెట్ జట్టును అభినందించిన హైకోర్టు సీజే

స్వర్ణసాగరం అమరావతి



దక్షిణ భారతదేశ అడ్వొకేట్స్ 7వ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచి కప్ గెలుచుకున్న ఏపీ న్యాయవాదుల క్రికెట్ జట్టును హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జట్టు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ న్యాయవాదుల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సురేష్‌కుమార్, బార్ కౌన్సిల్ సభ్యుడు చలసాని అజయ్‌కుమార్ పాల్గొన్నారు. జట్టు సభ్యులు న్యాయమూర్తులతో ఫొటోలు దిగారు. ?య బెంగళూరులో ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు ఈ క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. విజేతగా నిలిచిన ఏపీ న్యాయవాదుల క్రికెట్ జట్టు సభ్యులు గురువారం హైకోర్టులో సీజేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని సీజే అభినందించారు.

## బాబు సర్కార్ దగాపై అంగన్‌వాడీల ఉద్యమబాట




-మొదటిపేజీ తరువాయి

వ్యక్తం చేశారు. ఇప్పటికే మూడు సార్లు మంత్రి సంధ్యారాణి చర్చలు జరిపారని, సీఎంతో మాట్లాడి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయినా ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. అందుకే మరోసారి ఉద్యమ బాట పడుతున్నామని చెప్పారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్(ఏఐటీయూసీ) అధ్యక్షురాలు జె.లలితమ్మ మాట్లాడుతూ.. దేశంలోని పలు రాష్ట్రాల్లో అంగన్‌వాడీల వేతనాలు పెంచినా.. ఏపీలో మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఏపీ ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) నాయకురాలు పి.పద్మ మాట్లాడుతూ.. నమ్మించి మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ప్రధాన హామీలు నెరవేర్చడం లేదని, ఇచ్చిన జీవోలు కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. సమావేశంలో నాయకులు టి.గజలక్ష్మి, ఎం.శారమ్మ, కె.పద్మ తదితరులు పాల్గొన్నారు. కాగా, తమ సమస్యలపై మంత్రి సంధ్యారాణి, మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సూర్యకుమారికి అంగన్‌వాడీ నాయకులు శుక్రవారం సచివాలయంలో వినతిపత్రం అందించారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.

**ప్రధాన డిమాండ్లు..**

2024 జూన్ నుంచి వేతనాలు పెంచుతామన్న హామీ అమలు చేయాలి. గ్రాట్యుటీ, మట్టి ఖర్చులు, మినీ వర్కర్లను మెయిన్‌గా మార్చుతూ ఇచ్చిన మూడు జీవోలు అమలు చేయాలి. హెల్పర్ల పదోన్నతికి మార్గదర్శకాలు రూపొందించాలి. అంగన్‌వాడీ పనులు మాత్రమే అప్పగించాలి. పదవీ విరమణ సందర్భంగా ఇచ్చే ప్రయోజనాలను పెంచాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్, సంక్షేమ పథకాలు అందించాలి. పెండింగ్‌లో ఉన్న సూపర్‌వైజర్ పోస్టులపై నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్రంలో 1,810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలి.

## 'సీమ'కు ఎప్పుడూ బాబు ద్రోహమే




-మొదటిపేజీ తరువాయి

పేరుతో పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. దీనికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, మాజీమంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ ఏమన్నారంటే..

**'సీమ' లిఫ్ట్‌పై విస్తృత చర్చ జరగాలి..**

రైతులు విత్తనాలు, ఎరువులతో పాటు ఏదైనా కొనుగోలు చేయగలరు. కానీ, సాగునీరు కొనలేరు. దీన్ని ప్రభుత్వాలు అందించాలి. అది వాటి బాధ్యత. చంద్రబాబు ఎప్పుడూ రైతుల గురించి ఆలోచించలేదు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 11 వేల నుంచి 44 వేల క్యూసెక్కులకు వైఎస్సార్ పెంచారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీశైలంలో 800 అడుగుల నుంచే నీటిని ఎత్తిపోసేలా రాయలసీమ లిఫ్ట్ చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం పాలమూరు--రంగారెడ్డి, భీమా, నెట్టెంపాడు ఎత్తిపోతలతో 800 అడుగుల నుంచే నీటిని తోడేలా ప్రాజెక్టులు నిర్మించింది. దీంతో మనమూ లిఫ్ట్ నిర్మించాల్సి వచ్చింది. కానీ, చంద్రబాబు వచ్చాక పనులు ఆపేశారు. తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం చంద్రబాబుతో మాట్లాడి ప్రాజెక్టు ఆపించానని రేవంత్‌రెడ్డి చెప్పేదాకా దీని వెనకున్న కుట్రను ఎవరూ గ్రహించలేదు. రాయలసీమ లిఫ్ట్‌పై విస్తృత చర్చ జరగాలి. చంద్రబాబు వైఖరిని ఎండగట్టాలి. దీనిపై కార్యాచరణ రూపొందించి పోరాడాలి. వ్యవసాయం, సాగునీటి విషయాల్లో చంద్రబాబు 'సీమ'కు ఎప్పుడూ ద్రోహమే చేస్తున్నారు. రాయలసీమ లిఫ్ట్ సాధన ఉద్యమాన్ని జిల్లా స్థాయి నుంచి నియోజకవర్గ, మండల స్థాయికి తీసుకెళ్లాలి.

**మా ప్రాంతం గొంతు కోయడమే..**

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను చంద్రబాబు ఆపడమంటే మా ప్రాంతం గొంతు కోయడమే. ఎవరు అడ్డొచ్చి?చనా లిఫ్ట్‌ను ఆపలేరు. దాన్ని కచ్చితంగా సాధిస్తాం. రాయలసీమ లిఫ్ట్‌ను చంద్రబాబు ఆపేస్తే సీమ వాసి అయి ఉండి మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించడంలేదు. ఆయనకు సిగ్గుందా? చంద్రబాబు సీమకు చేసిన ఒక్క మంచి పని చెప్పాలి. సీమ లిఫ్ట్ పూర్తయితే హంద్రీ--నీవా నీటిని మొత్తం అనంతపురం, కర్నూలు జిల్లాలు వినియోగించుకోవచ్చు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ అంటున్నారు. కానీ, సీమకు సాగునీరిస్తే అమరావతి కంటే ఎక్కువగా రైతులు సెల్ఫ్ ఫైనాన్స్ చేసి ప్రభుత్వానికి ఆదాయం ఇస్తారు. రేవంత్ తెలంగాణ అసెంబ్లీలో చెప్పే వరకూ రాయలసీమ లిఫ్ట్ రూ.3,850 కోట్లతో నిర్మిస్తున్నామని ఎవ్వరికీ తెలీదు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మాజీ ఎంపీలు గోరంట్ల మాధవ్, రంగయ్య, మాజీ ఎమ్మెల్యేలు పెద్దారెడ్డి, వై. వెంకట్రామిరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, అనంత, చిత్తూరు పార్లమెంట్ పరిశీలకుడు నరేశ్‌కుమార్‌రెడ్డి, చవ్వా రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సమావేశంలో చేసిన తీర్మానాలు**

‘ హంద్రీ--నీవా ప్రధాన కాలువను 6,300 క్యూసెక్కులకు విస్తరించాలి.
‘ హంద్రీ--నీవా డిస్ట్రిబ్యూటరీలను పూర్తిచేసి ఆయకట్టుకు నీరివ్వాలి.
‘ బీజేపీ ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్ అమలుచేయాలి.
‘ కర్నూలులో హైకోర్టు ఏర్పాటుతో పాటు లా యూనివర్సిటీ నిర్మించాలి.
‘ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను 80 వేల క్యూసెక్కులకు పెంచాలి.
‘ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే పూర్తిచేయాలి.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# ముందస్తుగా మెట్ట జన్మదిన వేడుకలు

## ముత్తుకూరు మండల వైసీపీ అధ్యక్షుడికి ముస్లిం యువత శుభాకాంక్షలు

ముత్తుకూరు..స్వర్ణ సాగరం

మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ముందస్తుగానే ఘనంగా ప్రారంభమయ్యాయి. తాళ్లపూడి, నెల్లూరు ఆయన నివాసాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఎంపీటీసీ సభ్యుడు నవీద్ భాష ఆధ్వర్యంలో ముస్లిం యువత భారీ సంఖ్యలో తరలివచ్చి విష్ణువర్ధన్ రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డితో కేక్ కట్ చేయించి ఘనంగా సత్కరించారు. అనంతరం యువతతో కలిసి ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. నిరంతరం ప్రజల చెంతనే ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షమ్ము, రవూఫ్, సిరాజ్, రితేష్, తాజుతో పాటు వైఎస్సార్సీపీ కార్యకర్తలు, ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు





# ఘనంగా మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు

## అభిమానుల కోలాహలం మధ్య కేక్ కట్ చేసిన వైఎస్సార్‌సీపీ నేత

## ముత్తుకూరు మండలంలో పండుగ వాతావరణం

ముత్తుకూరు..స్వర్ణ సాగరం

మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు, పార్టీ శ్రేణుల మధ్య అత్యంత ఘనంగా జరిగాయి. విష్ణువర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు ముందుగానే సంబరాలు మొదలుపెట్టారు. నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న విష్ణువర్ధన్ రెడ్డి నివాసానికి ఎంవీవీఆర్ యువసేన తాళ్లపూడి సభ్యుల మెట్ట విష్ణువర్ధన్ రెడ్డిని గజమాలతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తన చిత్రంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కేక్‌ను అభిమానుల మధ్య ఆయన కట్ చేశారు.ఈ కార్యక్రమంలో నాసిన శ్రీధర్, పంబా సాయికుమార్, నాసిన శ్రీనాథ్, ఆలపాక కార్తీక్ తదితరులు పాల్గొన్నారు





# మనబడి జ్ఞానబాటలో భాగంగా చైతన్య ర్యాలీ, మానవహారం

ముత్తుకూరు: స్వర్ణ సాగరం

మనబడి జ్ఞానబాట' కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఈదూరు ఈశ్వరమ్మ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు చైతన్య ర్యాలీతో పాటు మానవహారం నిర్వహించారు. పాఠశాల హెడ్మాస్టర్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాల నుండి ప్రధాన రహదారి మీదుగా విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. విద్య ప్రాధాన్యత, పాఠశాలల అభివృద్ధి, పరిశుభ్రత, క్రమశిక్షణ, ప్రభుత్వ బడిలో చేరుదాం బంగారు భవిష్యత్తు నిర్మించుకుందాం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు రహదారి పక్కన మానవహారం ఏర్పాటు చేసి సమాజానికి విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.





# 8వ పోషణ పక్వడా పక్షోత్సవాలు విజయవంతం చేద్దాం

## సీడీపీఓ సరోజినీ

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 10



మహిళా శిశు సంక్షేమ శాఖ కనిగిరి ప్రాజెక్ట్ కార్యాలయం నందు 8వ పోషణ పక్వాడ 2026 పక్షోత్సవాల కార్యక్రమం ప్రాజెక్ట్ సి డి పి ఓ పి. సరోజిని ఆధ్వర్యంలో నిర్వహించబడినది. సి డి పి ఓ సరోజినీ కార్యకర్తలను మరియు సూపర్వైజర్ లను ఉద్దేశించి 09/04/2026 నుండి 23/04/2026 వరకు ప్రతి గ్రామ స్థాయిలోనూ, సచివాలయ స్థాయిలోను 8 పోషణ పక్షోత్సవాలను జరపాలని ప్రతి గ్రామంలో కూడా గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పోషకహారం, 0–3 పిల్లలకు తల్లిపాలు ఇస్తూ అదనపు పోషకహారం అందించడం, 3–6 పిల్లలకు స్రీన్ టైమ్ తగ్గించి, మెదడు పెరుగుదల కు సహకరించే ఆటలు, పాటలు, కథ లతో పిల్లల బాల్యం సాగాలని తల్లులకు వారి కుటుంబ సభ్యులకు అవగాహనా కల్పించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ లు పద్మజ, పార్వతి, జరీనా, సుమతి, ధనలక్ష్మి, మల్లేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయానికి 10 వీల్ చైర్స్ విరాళం

కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 10



భక్తుల సౌకర్యార్థం 10 వీల్ చైర్స్ విరాళం. కాణిపాకం శ్రీ వ రసిద్ధి స్వామివారి ఆలయమున కు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం 10 వీల్ చైర్స్ విరాళం సుమారు విలువ 80,000 రూపాయలు, దాత స్మైల్స్ ఫౌండేషన్ మనోజ్‌రెడ్డి వారి బృందం చిత్తూరు వారు, ఆలయ మునకు విరాళంగా అందజేశారు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

# బస్సు ప్రమాద మృతురాలు గోబిదేశి నాగచైత్ర కుటుంబానికి రూ. 1,00,000 లక్ష రూపాయలు అందజేసిన దద్దాల



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 10

వైఎస్సార్సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరియు పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సూచనల మేరకు కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఇటీవల మార్కాపురంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెలిగండ్ల మండలం మోటుపల్లి గ్రామానికి చెందిన గోబిదేశి నాగ చైత్ర కుటుంబాన్ని శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి తన తల్లిదండ్రులు గోబీదేశి బాలచంద్రుడు – మల్లీశ్వరి లకు రూ. 1,00,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అతని మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనో ధైర్యంగా ఉండాలని సూచించారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుంటక తిరుపతిరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి ,వైసీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం,తాతపూడి నాని, ముక్కు కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి , గుంటక నారాయణ రెడ్డి, నాగం వెంకటయ్య, ముక్కు వెంకటేశ్వర రెడ్డి,నాగ వెంకట పిచ్చయ్య, ముక్కు నారాయణరెడ్డి, ముక్కు బాలిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# మరమ్మత్తుల కోసం పవర్ కట్

## ముత్తుకూరులో విద్యుత్ సరఫరా నిలిపివేత

ముత్తుకూరు:స్వర్ణ సాగరం




బ్రహ్మదేవి పరిధిలోని 132 కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల పనులు చేపట్టనున్న నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి షేక్ అక్బర్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ నిలిపివేత అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సామర్థ్య వృద్ధి మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 10





కనిగిరి మున్సిపాలిటీలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో, జ్ఞాన భాగస్వామిగా ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ (AIILSG) సహకారంతో శానిటరీ కార్మికుల కోసం ఒక రోజు సామర్థ్య వృద్ధి మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి మున్సిపల్ కమిషనర్ శ్రీ పి. శ్రీధర్ మరియు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్కే. నాయబ్ రసూల్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు శానిటేషన్ కార్మికుల సేవలను ప్రశంసిస్తూ, నగర పరిశుభ్రతలో వారి పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో శానిటరీ కార్మికులకు ఘన వ్యర్థాల నిర్వహణ (Solid Waste Management), తడి–పొడి వ్యర్థాల వేరు చేయడం (Segregation), సురక్షిత రవాణా విధానాలు, వ్యక్తిగత రక్షణ పరికరాలు (PPE Kits) వినియోగం మరియు ఆరోగ్య భద్రత చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే ఫీల్డ్‌లో పనిచేసే సమయంలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు మరియు శుభ్రత నియమాలపై ప్రాక్టికల్ డెమో కూడా నిర్వహించారు.కమిషనర్ శ్రీ పి. శ్రీధర్ మాట్లాడుతూ శానిటరీ కార్మికులు PPE కిట్లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని, స్వీయ భద్రతతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో ముందుండాలని సూచించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్కే. నాయబ్ రసూల్ మాట్లాడుతూ, రోజువారీ పనుల్లో సేఫ్టీ ప్రోటోకాల్స్‌ను కచ్చితంగా పాటించాలని మరియు మున్సిపాలిటీ పరిధిలో శుభ్రత ప్రమాణాలను మెరుగుపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, శానిటరీ సూపర్వైజర్లు మరియు శానిటేషన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా కార్మికుల నైపుణ్యాలు మెరుగుపడి, కనిగిరి పట్టణాన్ని మరింత స్వచ్ఛంగా మార్చడానికి ఇది తోడ్పడుతుందని అధికారులు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన బీఈడీ పరీక్షలు

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 10



కనిగిరి పట్టణంలోని జిసి అండ్ వైపి అండ్ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న బీఈడీ రెండవ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ పరీక్షలు శుక్రవారంతో ప్రశాంతంగా ముగిశాయి శుక్రవారం నాడు జరిగిన ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ పరీక్షకు మొత్తము 324 మందికి గాను 313 మంది హాజరైనట్లు 11 మంది గైర్హాజర్ అయినట్లు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిశీలకుడు సాకం కాశిరెడ్డి సి ఎస్ నరసింహారావు తెలిపారు.

# "రాష్ట్రస్థాయిలో"పి జి ఆర్ ఎస్

2600 అర్జీలతో "సర్వేపల్లి 9వ స్థానం"

తోటపల్లి గూడూరు





ప్రజా దర్బారులో ఎమ్మెల్యే సోమిరెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులతో కలిసి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2600 అర్జీలతో రాష్ట్రస్థాయిలో సర్వేపల్లి 9వ స్థానంలో ఉండడం విశేష మన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారం కొరకు చెముడుగుంట శ్రీద్సుకళ్యాణ మండపంలో స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహించినట్లు తెలిపారు.11,000 మందికి ఆధార్ కార్డులు అందించినట్లు తెలిపారు.ప్రజా దర్బార్ లో అధికంగా రెవిన్యూ సమస్యలు ఉన్నాయన్నారు.వైసీపీ పాలన లోపభూయిష్టం కారణంగా వేలాది ఎకరాలభూములు వివాదస్పదంగ మారాయన్నారుప్రతి లేఅవుట్లో 10% ఓపెన్ స్పేస్ కాపాడేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చామన్నారుప్రజా దర్బారులో 85 అర్జీలు వచ్చినట్లు వాటిని పరిష్కరించే క్రమంలో ఆయా శాఖల అధికారులకు పంపామన్నారుఈ కార్యక్రమంలోరాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్రజాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోడూరు సాగునీటి సంఘం అధ్యక్షులు బాబు నాయుడుతోటపల్లి గూడూరు సహకార బ్యాంక్ అధ్యక్షులుఎస్ సురేష్ రెడ్డి వరిగొండ నాయకులు చిన్న బాబిరెడ్డి స్థానిక నేతలు అధికారులు పాల్గొన్నారు

## నలగాంపల్లెలో 8 వ పోషణ్ పక్వాడ కార్యక్రమం

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 10





బంగారుపాలెం మండల పరిధిలోని నలగాంపల్లె అంగన్వాడి కేంద్రం నందు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని వినత శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఎదుగుదలకు పోషక ఆహారం ఇవ్వాలని ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుందని మెదడు అభివృద్ధికి సహాయపడుతుందని పిల్లలకు ఇంటి లోపల బయట ఆడుకునేందుకు ప్రోత్సహించాలని దీని వలన శారీరక అభివృద్ధి మరియు సామాజిక అభివృద్ధి పెరుగుతుందని అవగాహన కల్పించారు తల్లి మరియు బిడ్డల యొక్క పోషణ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్యాక్ చేసి జంక్ ఫుడ్ వలన కలిగే నష్టాలను ఆరోగ్యకరమైన వంటల వల్ల కలిగే లాభాలను తెలియజేస్తు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రతి అంగన్వాడీ కేంద్రం నందు ఈ నెల 9 వతేది నుండి 23 వ తేదీ వరుకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు గ్రామస్తులు పాల్గొన్నారు

## రీ-సర్వేతో భూముల సమస్యలు పరిష్కారం

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 10



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో గ్రామాలలో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను సర్వే చేయించుకోవాలని కనిగిరి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. గురువారం కనిగిరి మండలంలోని తుమ్మగుంట గ్రామంలో భూసర్వేపై రైతులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కారానికి ఈ భూ సర్వే ఎంతో ఉపయెగ పడతుందన్నారు. రైతులందరు సర్వే టీంలు కొలతలు వేసే రోజు పొలాలకు వెళ్లి తమ వద్ద ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు, లింక్ డ్యాక్మెంట్లు, రిజిస్ట్రేషన్ స్లాంపులు అధికారులకు చూపించాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి భూ సర్వే లేక రైతుల భూములు రికార్డులో నమోదు కాక పోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరిత గతిన సర్వే పూర్తి చేయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కనిగిరిమండల సర్వేయర్ రమణయ్య, VRO కాశి రావు, సచివాలయం సర్వేయర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కనిగిరి ఇంచార్జి డీఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 10



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇంచార్జ్ డిఎస్పీ వి వి రమణ కుమార్ ని మాజీ కనిగిరి మున్సిపల్ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు పూలకుండిని అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ భేటీలో పట్టణంలోని స్థానిక సమస్యలు, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై చర్చించినట్లు తెలిపారు.ఇలాంటి మర్యాద పూర్వక భేటీలు తరచుగా కొత్త అధికారులకు స్థానిక ప రిస్థితులను తెలియజేయడానికి జరుగుతుంటాయని అన్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ నాయబ్రసూల్, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ రమేష్ బాబు, నవ కుమార్, న్యాయవాది సు మైర్,సుహైల్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలి

శ్రీ భారత్ ట్రస్ట్ చైర్మన్ కొమారి.కోటేశ్వరరావు

అట్టడుగు వర్గాల ప్రజలకు సమాన హక్కులకు 'సత్య శోధక్ సమాజం

కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 10



దేశానికి మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే చేసిన త్యాగాలను గుర్తించి వారిరువురికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని శ్రీ భారత్ ట్రస్ట్ చైర్మన్ కె కోటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.కోటలో శుక్రవారం విలేకరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతి రావు పూలే అన్నారు.జ్యోతి రావు పూలేని జ్యోతిబా పూలే అని కూడా పిలుస్తారని చెప్పారు. అట్టడుగు వర్గాల స్త్రీ పురుషులు చదువుకోవాలని అభివృద్ధిలోకి రావాలని తపించిన మానవతావాదన్నారు. అస్పృశ్యతకు,కుల నిర్మూలనకు వ్యతి రేఖంగా పోరాటం చేశారు. సతీ సహగమనం,బాల్య వివాహాలు,వితంతు వుల పట్ల వివక్ష ఇలా అనేక సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా స్థిరంగా, ధైర్యంగా పోరాడారన్నారు. ఇందుకు ఉన్నత కులాల వారు ఈ దంపతులను వెలివేస్తే వారు భయపడలేదన్నారు.అట్టడుగు వర్గాల ప్రజలకు సమాన హక్కులు ఏర్పడేలా 'సత్య శోధక్ సమాజం' ఏర్పాటు చేశారన్నారు.1882లో పర్యటించిన విద్యా కమీషన్ ముందు నిమ్న కులాల వారికి చదువుకునే అవకాశాలు ఎక్కువ కల్పించి,సహాయాలు చేయాలని, ప్రాథమిక విద్య అన్ని గ్రామాల్లో అందరికి తప్పనిసరిగా ఉండాలనే నిబంధన అమలు చేయాలని అనేక చోట్ల వాదించి వినతి పత్రాలు సమర్పించారన్నారు.లిదేశంలో తొలి ఉపాధ్యా యురాలులిస్ఫూర్తి ప్రదాత ! సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే.కుల మత బేధాలు,ఆస్తి అంతస్తులు వయసు బేధాలు పాటించకుండా స్త్రీ,పురుషులను చదువుకోమని 1848 నుంచే ప్రబోధించిందని శ్రీ భారత్ చైర్మన్ కె కోటేశ్వరరావు అన్నారు. సావిత్రి బాయి పూలె ఆమె చేసిన విప్లవ ప్రసంగాలు ఆనాటి మహిళలలో ఎందరికో స్ఫూర్తి నిచ్చిందన్నారు. ఈమె గొప్ప రచయిత్రి, ఉపన్యాసకురాలు,చెడుపై సంయమనంతో పోరాడిన విప్లవ కారిణి వితంతు వివాహాలు ప్రోత్సహించి,అనేక పెళ్లిళ్లు చేసి సామాజిక చైతన్యం తీసుకుని వచ్చిన ధీర వనిత అన్నారు.మన దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయు రాలిగా పేరు తెచ్చుకుని ఆడవారిని చదువుకో మని నినదిస్తూ ఉచితంగా చదువు చెప్పే ప్రయత్నంలో దూసుకెళ్ళి 18పాఠశాలలు భర్త జ్యోతి రావుతో కలిసి నెలకొల్పి ఉచిత విద్య అందించింది. అందుకే క్రాంతి బాయిగా కూడా సావిత్రీ బాయి పూలేని ప్రజలందరూ పిలిచే వారు. కనుకేనే సావిత్రీ బాయి భారతదేశ చరిత్రలో ఒక అమర జ్యోతి. పితృస్వామ్యం పై అక్షర యుద్ధం నడిపిన కవయిత్రి.భారత దేశ చరిత్రలో మహిళా సాధికారతకు సిసలైన రూపం.ఒక వేగుచుక్క. సాహసోపేతమైన జీవితం గడిపిన తొలితరం మహిళా ఉద్యమకారిణి 19వ శతాబ్దంలో కుల వ్యతిరేఖ ఉద్యమాల్లో,స్త్రీ హక్కుల పారాటాల్లో సావిత్రి బాయి నిర్వహించిన పాత్ర మరపురానిది.అందుకే భారత దేశంలోని ఆధునిక విద్యా మాత అని కూడా పిలుస్తారు.సామాజిక ఉద్యమ కారిణి,విద్యా విప్లవ యోధురాలు సావిత్రి భాయి పూలే !సావిత్రి బాయి జయంతిని భారత దేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు.1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా బిళ్ళను విడుదల చేసింది.పూణే విశ్వ విద్యాలయంతో పాటు అనేక సంస్థలకు, విద్యాలయాలకు, వసతి గృహాలకు సావిత్రిబాయి పూలే పేరు పెట్టారన్నారు. తెలంగాణ ప్రభుత్వం జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధి కారికంగా ప్రకటించింది.బీసీ మహిళా సాధి కారతను కూడా తెలంగాణ ప్రభుత్వం గుర్తించడం విశేషం అని కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు కె.శ్రీనివాసులు,కె.ఈశ్వరమ్మ, ఆర్.కృష్ణ వేణి లు పాల్గొన్నారు.

# "అంగన్వాడీ కేంద్రాలకు" "మహర్దశ"







సౌత్ ఇండియా పామాయిల్ కంపెనీ తోడ్పాటు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 10

అంగన్వాడీ కేంద్రాలకు మహర్దశ కలిగిందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వరిగొండ గ్రామంలో అంగన్వాడి కేంద్రాలకు సౌత్ ఇండియా కంపెనీ ద్వారా సరఫరా చేసిన సామాగ్రిని కంపెనీ ప్రతినిధి చంద్రమౌళితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తోటపల్లి గూడూరు ముత్తుకూరు మండలాల ఎస్ సి ఎస్ టి కాలనీలోని 45 అంగన్వాడీ కేంద్రాలకు రూ 13 లక్షల పదహారు వేల 220 ఇల్లు విలువ గలిగిన సామాగ్రి 20 టీవీలు 180 కుర్చీలు 126 స్మాల్ చైర్స్ స్టవ్లు కుక్కర్లు 105 ఫ్యాన్లు 135 మ్యాట్లు సరఫరా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు ఒక్కొక్క కేంద్రానికి రూ 29 250 విలువ కలిగిన సామాగ్రి అందించామన్నారు. గిరిజనుల సమస్యలను ఎస్టీ కమిషన్ దృష్టికి తెచ్చామన్నారు. అదే విధంగా చల్లా యానాదుల జీవన విధానంపై సమగ్ర సర్వే హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు పోషణ పట్వాడా ద్వారా తల్లి శిశువు గర్భిణీ బాలింతల సంరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి అవసరమైన పోషక విలువల ప్రాధాన్యతను వివరిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు గిరిజనులు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు ఈ కార్యక్రమాలలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర స్థానిక నేత కోడూరు శ్రీనివాసులు రెడ్డి (చిన బాబిరెడ్డి) స్థానిక నాయకులు అధికారు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు

## వి ఆర్ సి టవర్ క్లాక్ వద్ద ముత్తుకూరు బస్సులు ఆగే దగ్గర బస్టాప్ ఏర్పాటు చేయాలి

జనసేన పార్టీ ఆధ్వర్యంలోసంతకాల సేకరణ

నెల్లూరుస్వర్ణ సాగరంఏప్రిల్ 10





డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడుఆధ్వర్యంలో సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలం వైపు వెళ్లే 20 గ్రామాలకు సంబంధించినటువంటి బస్సులు ఆగు స్థలం వద్ద ప్రయాణికులు ఎండకు ఎండి వానకు తడిచి ఇబ్బందులు పడుతున్నారని వారి వద్ద సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది సర్వేపల్లి నియోజకవర్గం లోని ముత్తుకూరు మండలం ముత్తుకూరు గేటు సెంటర్ ప్రస్తుతం VRC టవర్ క్లాక్ దగ్గర నుంచి ముత్తుకూరు వైపు వెళ్లేటువంటి బస్సులు ఆగుతాయి . ఇక్కడ ముత్తుకూరుకు వెళ్లేటువంటి వృద్ధులు, విద్యార్థిని, విద్యా ర్థులు,వివిధ కంపెనీలలో పనిచేసేటువంటి వారు వివిధ రకాల వ్యాపారాలను కొనసా గించుకునేటువంటివారు ముత్తుకూరుకు వెళ్లే బస్సులకు కోసం ఆగాలంటే ఇక్కడ నిలబడి ఎండకి ఎండాలి వానకి తడవాలి కనీసం నిలబడేందుకు షెల్టర్ కూడా లేనటువంటి పరిస్థితి కాబట్టి దయచేసి ప్రయాణికులు తరపున ప్రజల తరపున ప్రజాప్రతినిధులని చేతులు జోడించి నమస్కరించి వేడుకుంటున్నాం మాకు ఇక్కడ ఏసి బస్టాప్లు అవసరం లేదు ఒక 20మంది కూర్చునేందుకు వసతిని కల్పిస్తేచాలని మీడియా పూర్వకంగా కోరుతున్నాం.... ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల నీ నియర్ నాయకులు రహీం వెంకటాచల్ మండల కార్యదర్శి సంధులు శ్రీహరి మనుబోలు మండల ప్రధాన కార్యదర్శి శివరాత్రి సందీప్ పాల్గొన్నారు

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పనితీరుపై ఆగ్రహం





పెళ్లకూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 10.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులు సక్రమంగా లేకపోవడంతో ఆశాఖ ఫీల్డ్ అసిస్టెంట్ ల పై డ్వామా పీడీ, శ్రీనివాస ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన 17వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక నందు వివిధ ప్రాంతాలకు చెందిన ఉపాధి పనులపై బహిరంగ చర్చ నిర్వహించారు. 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు 543 పనులు చేపట్టి 3.57 కోట్ల నిధులు ఖర్చు చేసినట్లు ఉపాధి లెక్కలు రుజువు చేస్తున్నాయి. అయితే ఈ పనుల్లో జరిగిన తేలికపాటి అవుతవుకులపై 2.91 లక్షలు రికవరీ విధించారు. ఉపాధి పనులకు సంబంధించి కూలీలకు 300 రూపాయలు గిట్టుబాటు అయ్యేలా నిబంధనల ప్రకారం పనులు చేసి అవసరమైన వారికి ఆదివారం కూడా పని కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు జరిగే పనులను పర్యవేక్షిస్తూ ఉపాధి హామీ మేట్ ల వద్ద మాస్టర్లు వేసుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమీల రాణి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, పేద ప్రాంతాల ఫీల్డ్ అసిస్టెంట్ ల, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారుపాళ్యంలో ద్విచక్ర వాహనదారులకు రోడ్డు నియమాల హెల్మెట్ పై అవగాహనా కార్యక్రమం

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 10

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని చెన్నై బెంగళూరు జాతీయ రహదారి పాలేరు ప్లై ఓవర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం స్థానిక పోలీస్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు నియమాలు,రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు.కార్లు నడుపువారు షీట్ బెల్ట్ పెట్టుకోవాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోండి బహుమతి పట్టు కోండి అంటూ అవగాహన కల్పించారు. అలాగే సక్రమమైన రికార్డులు లేని వాహనాలకు అపరాధం విధించారు.ఈ కార్యక్రమం లో ఎస్సై ప్రసాద్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






# దివ్యచక్ర వాహనా దారులు హెల్మెట్ ధరించడం శ్రేయస్కరం.

## అవేర్నెస్ ప్రోగ్రాంలో సైబర్ క్రైమ్ గురించి తెలియజేస్తున్న ఎస్సై బాను ప్రసన్న.

నాయుడుపేట ఎస్సై భాను ప్రసన్న.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 10.





దివ్య చక్ర వాహనదారులు హేలిమెంట్ తప్పనిసరిగా ధరించాలని ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ భాను ప్రసన్న హెచ్చరించారు.శుక్రవారం తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలోని తిమ్మాజీ కండ్రిగ ప్రాంతాల్లో అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటుచేసి సైబర్ క్రైమ్,చైన్ స్నాచింగ్,రోడ్డు సేఫ్టీ,గురించి అక్కడున్న ప్రజలకు తెలియజేశారు.అనంతరం మద్యం,గంజాయి లాంటి వాటిపై ప్రజలకు తెలియజేస్తూ ఎవరైనా గంజాయి అమ్మిన యెడల మీకు సమాచారం అందితే 100కి సమాచారం అందజేయాలని తెలిపారు.అలాగే స్వర్ణముఖి నది ప్రాంతాల్లో నలుగురు వ్యక్తులు మద్యం సేవించడంతో వాళ్లపై చర్యలు తీసుకోవడం జరిగింది. అనంతరం మోటార్ సైకిల్ వాహనాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ.భాను ప్రసన్న మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు మీకు ఒక కుటుంబం ఉందని తెలుసుకొని హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని,తలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి హెల్మెట్ ను ధరించాలని వాహన చోధకలను విజ్ఞప్తి చేశారు.అనుకోని సంఘటనలు వల్ల యాక్సిడెంట్ జరిగినప్పుడు హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాపాయం నుండి రక్షిస్తుందన్నారు.రాంగ్ రూటు డ్రైవింగ్ ప్రమాదకరమని,రాంగ్ రూటు డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని వాహనాదారులకు తెలియజేశారు. ఆమె వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు..

# నేడు నాయుడుపేట ప్రాంతాల్లో విద్యుత్తు సరాపర నిలుపువేత.

నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈ ఎన్.శివ శంకర్.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 10.



తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని రెండవ శనివారం కావడంతో తుమ్మూరులోని 33/11 కెవి సబ్ స్టేషన్, జువ్వల పాలెం 33/11 సబ్టేషన్ల ఫీడర్లో అత్యవసర మరమ్మతులు చేయడం కోసం శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని నాయుడుపేట పట్టణ విద్యుత్ శాఖ ఏఈ ఎన్.శివశంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ నాయుడుపేటలోని తుమ్మూరు, జువ్వలపాలెం, సీఎస్ తేజ సెంటర్, మంగపతి నాయుడు నగర్, కుమ్మర వీధి,బేరిపేట,ఆర్ముగ నగర్, రజక కాలనీ,మార్కెట్ వీధి, శివాలయం వీధి,చిన్న దర్గా రోడ్డు, బ్రాహ్మణ స్ట్రీట్,ఆకుతోట వీధి, గిండివారి తోట,శెట్టిపల్లి వారి వీధి, బజారి వీధి,గరిడీ వీధి,అగ్రహార పేట,కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అందుకు పట్టణ ప్రజలు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# బొమ్మిరెడ్డి రిసెప్షన్ కు హాజరైన కాకాణి పూజితమ్మ

మనుబోలు, స్వర్ణ సాగరం :



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితమ్మ మనుబోలు వైకాపా నాయకులు బొమ్మిరెడ్డి మధు రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్కు శుక్రవారం విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముందుగా ఆమెకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ వేడుక అత్యంత వైభవంగా ఆయన స్వగృహంలో ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ రెడ్డి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.. నెల్లూరులో అంగరంగ వైభవంగా వివాహం జరిగిన విషయం అందరికీ తెలిసిందే... ఈ కార్యక్రమానికి కొండ్రెడ్డి రంగారెడ్డి మండల వ్యాప్తంగా వైసీపీ నాయకులు చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి చిట్టమూరు అనితమ్మ, మన్నెమాల సాయి మోహన్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్,ముంగ రవీందర్ రెడ్డి, పార్వతీశ్వర్ రెడ్డి తుపాకుల గిరి కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లు తొలగించండి... (వార్తకు స్పందన)

మనుబోలు, స్వర్ణ సాగరం:



స్పీడ్ బ్రేకర్లుతొలగించండి.. ఇదే విషయమై స్వర్ణ సాగరం పేపర్లో ఇటీవల వార్త ప్రచురణ కావడంతో పంచాయితీ అధికారులు స్పందించారు. బీసీ కాలనీలో ఐదు సిమెంట్ రోడ్లను లక్షలాది రూపాయలతో నిర్మించి ఉండగా కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా తమ ఇంటి ముందు స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేశారు.ద్విచక్ర వాహన దారులు అవస్థలు పడుతున్నారు. దీంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందిగా ఉన్న స్పీడు బ్రేకర్లను తొలగించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# వైభవంగా ధ్వజారోహణ ...

మనుబోలు, స్వర్ణసాగరం:



శ్రీ కామాక్షితాయి సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం బద్దెవోలు క్రాస్ రోడ్ సమీపం లోని సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద వైభవంగా ధ్వజరోహణ కార్యక్రమాన్ని అర్చకులు సాయికుమార్ శర్మ నిర్వహించారు. ముందుగా గణపతి హోమం వాస్తు దోష పూజ పుణ్యావాహనం రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణ చేశారు. ఈ సందర్భంగా సంతానం లేని వారికి కోడి ముద్ద ప్రసాదాన్ని అందజేశారు. ఈ ప్రసాదం కోసం జిల్లా నలుమూలల నుంచి మహిళలు తరలివచ్చారు. ఈ కోడి ముద్ద తింటే సంతానం కలుగుతుందని శాస్త్రం చెబుతుంది.

# మనబడి జ్ఞాన బాట ర్యాలీ

మనుబోలు, స్వర్ణ సాగరం:




విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటూ ఎంఈఓ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో మనబడి జ్ఞాన బాట ర్యాలీని శుక్రవారం విద్యార్థులతో చేపట్టారు. జడ్పీ బాలుర బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో స్కూల్ వద్ద నుంచి వైఎస్ఆర్ సర్కిల్ వరకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలజాక్షి ఎంఈఓ 2 రమేష్ కుమార్ డిప్యూటీ ఎంపీడీవో గరుడయ్య ప్రధానోపాధ్యాయులు అమూల్య కుమారి పిడి మంజువాణి తదితరులు పాల్గొన్నారు.

# సీఈవో ప్రత్యేక తనిఖీ

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 10.



పెళ్లకూరు మండల పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం నెల్లూరు జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. పలు రికార్డులను పరిశీలించారు. రాబోవు వేసవి దృష్టా గ్రామ పంచాయతీలలో మంచినీటి కొరత రాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక అధికారులు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ నందు మంచి నీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యాలయంకు వచ్చు ప్రజల కోసం మంచినీటి సదుపాయం కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఎ. ప్రమీలరాణి ,ఏ వో అన్నపూర్ణావు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండలో ఎక్కువ తిరిగితే వడదెబ్బలు వచ్చే అవకాశాలు ఉన్నాయి హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ

పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 10



పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ శుక్రవారం పేటఅగ్రహారం సచివాలయం ౹ా కాలనీ సందర్శించి ప్రజలకు ఎండలు ఎక్కువగా ఉన్నాయని ఎండల్లో ఎక్కువ గా తిరిగితే వడదెబ్బ తగిలే అవకాశం ఉందని ఎక్కువ నీరసం అయి కళ్ళు మబ్బులు కమ్మి సృహతప్పి పడిపోతారని ఒకోసారి ప్రాణాపాయం కూడా కలుగుతుందని మీరు జాగ్రత్త గా ఉండాలని ఉదయం 10 తరువాత ఎవరు బైటకు వెళ్ళారాధని సాయంత్రం 5 తరువాత వెళ్లాలని తెలిపారు ౹ా=ా ప్యాకెట్స్ ను మీకు అలసట కళ్ళు తిరుగుట ఉంటే తప్పకుండ వాడాలని మా ఆరోగ్య కార్యకర్త ఆశ అంగన్వాడీ దగ్గర ఎపుడు అందుబాటులో ఉంటాయని తెలిపారు ఎక్కువ ఇబ్బంది ఉన్నచో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూతలపట్టు కు రావాలని తెలిపారు ఈ ఎండాకాలం లో కాటన్ బట్టలు మాత్రమే వేసుకోవాలని ఎక్కువ మంచి నీళ్లు తాగాలని వేడి గాలులు తగలకుండా చల్లని ప్రదేశం లోనే ఉండాలని సూచించారు ఈ కార్యక్రమం లో ఆరోగ్య కార్యకర్త పుష్పలత ఆశ సుజన ప్రజలు పాల్గొన్నారు

# “జాస్మిన్ రాజేష్ రెడ్డి”దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి”

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 10



మండలంలోని సీనియర్ పాత్రికేయులుకుందవరం బాబ్ జెడ్డయ్యషాహిదాకుమార్తె జాస్మిన్వీBAMS executive Nellore రాజేష్ రెడ్డి BTech mechanical engineer Puneలవివాహం 10 శుక్రవారంనెల్లూరులోని మాదాల చంద్రశేఖరం కళ్యాణమండపంలో వైభవంగా నిర్వహించారుఈ వివాహ వేడుకలలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి టిడిపి శ్రేణులతో కలిసి వచ్చి దంపతులను ఆశీర్వదించారు

# చిట్వేలి బస్టాండ్ అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీధర్ చొరవ,సొంత వేతనంతో పనులకు శ్రీకారం,

## కృతజ్ఞతలు తెలిపిన జనసేన నాయకులు మాదాసు నరసింహ,

స్వర్ణసాగరం న్యూస్,చిట్వేలి




చిట్వేలి మండల కేంద్రమైన చిట్వేలి ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చొరవ చూపారు, గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయనకు, చిట్వేలి హెల్ప్లైన్ సొసైటీ సభ్యులు బస్టాండ్ దుస్థితిని వివరించారు.దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శ్రీధర్, సమావేశం అనంతరం బస్టాండ్ ప్రాంగణాన్ని స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలించి,ఆ ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్త, కంపచెట్లు, అపరిశుభ్ర వాతావరణం చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు.బస్టాండ్ అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించిన ఆయన, తన ఒక నెల వేతనాన్ని ఈ పనుల కోసం వినియోగిస్తానని అక్కడికక్కడే ప్రకటించడం విశేషం. ఎమ్మెల్యే నిర్ణయంతో వెంటనే శుభ్రత మరియు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా చిట్వేలు మండల జనసేన నాయకులు మాదాసు నరసింహతో పాటు జనసైనికులు ఎన్డీఏ నాయకులు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన బస్టాండ్ను అభివృద్ధి చేయడానికి ముందుకు రావడం ప్రశంసనీయమని కొనియాడారు.స్థానిక ప్రజలు కూడా ఎమ్మెల్యే శ్రీధర్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బస్టాండ్ రూపురేఖలు మారుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ ను కలిసిన వి.రాజేష్.

నాగలాపురం -స్వర్ణ సాగరం,ఏప్రిల్ 10:



తిరుపతి జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నాగలాపురం మండలం ఎస్.ఎస్.పురం గ్రామ తెలుగుదేశ పార్టీ 206 బూత్ ఇంచార్జ్ యువ నాయకుడు వి.రాజేష్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ లోన్లను త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వరకట్న వేధింపుల కేసులో నిందితులకు జైలు శిక్ష.

స్వర్ణ సాగరం, తిరుపతి 10 ఏప్రిల్

తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., పర్యవేక్షణలో మహిళలపై జరుగుతున్న నేరాలపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయి. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీమతి శ్రీలత వారి ఆధ్వర్యంలో కేసు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ క్రమంలో మహిళా పోలీస్ స్టేషన్, తిరుపతి పరిధిలో నమోదైన వరకట్న వేధింపుల కేసులో కోర్టు శిక్ష విధించింది శ్రీమతి కుడితి సౌందర్య ఏ సుష్మ తన భర్త హేమకృష్ణ, అత్త సావిత్రి, మామ సుబ్రమణ్యం, ఆడబిడ్డ సుధాప్రియ తదితరులు తనను వరకట్న వేధింపులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేయగా, మహిళా పోలీస్ స్టేషన్, తిరుపతి వారు వరకట్న నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు ప్రక్రియలో మొత్తం 8 మంది సాక్షులను విచారించి, తిరుపతి 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయబడింది. అనంతరం కోర్టులో విచారణ పూర్తయ్యి, 10-04-2026 నాడు గౌరవ న్యాయమూర్తి గారు ఏ -1 నుండి ఏ -3 వరకు నిందితులను దోషులుగా తేల్చారు. నిందితులకు ఒక్కొక్కరికి 6 నెలల సాదారణ జైలు శిక్షతో పాటు రూ. 10,000/- జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., మాట్లాడుతూ, మహిళలపై జరిగే వరకట్న వేధింపులు వంటి సామాజిక దుష్ప్రవర్తనలను ఏ మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వరకట్నం డిమాండ్ చేయడం, వేధింపులకు గురిచేయడం చట్టపరంగా తీవ్రమైన నేరమని, ఇటువంటి కేసుల్లో నిందితులు తప్పించుకోలేరని హెచ్చరించారు. బాధిత మహిళలు ఎలాంటి భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని, ప్రతి ఫిర్యాదును గంభీరంగా తీసుకుని న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అలాగే, సమాజంలో మహిళల గౌరవాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కుటుంబ సభ్యులు కూడా చట్టాలను గౌరవిస్తూ మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని సూచించారు.మహిళలపై వేధింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని తిరుపతి జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

## నేర పరిశోధనలో ప్రతిభ: ఎస్ఐ శివ రాకేష్ కి ఎస్పీ ప్రశంసలు..



మనుబోలు, స్వర్ణ సాగరం:

మనుబోలు మండల ఎస్ఐ ఎం శివ రాకేష్ ను జిల్లా ఎస్పీ డాక్టర్ రజిత వేజెండ్ల చేతుల మీదుగా ప్రత్యేక ప్రశంసలు శుక్రవారం లభించాయి. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 'నెలవారీ నేర సమీక్షా సమావేశం సందర్భంగా

?గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆస్తి సంబంధిత నేరాలను ఛేదించడంలోనూ, నిందితులను పట్టుకుని రికవరీ చేయడంలో అద్భుతమైన పనితీరు కనబరిచినందుకు ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోవ్వూరు డబుల్ మర్డర్ కేసు దర్యాప్తులో "ఎస్ఐ శివరాకేష్" ప్రదర్శించిన సమయస్ఫూర్తిని ఎస్పీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. క్లిష్టమైన ఈ కేసులో శాస్త్రీయ ఆధారాలను సేకరించడం, నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించినందుకు ఆయనకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

## మైనార్టీలకు టిడిపి భరోసా



చీరాల

చీరాల నియోజకవర్గంలో ఎపీ స్టేట్ ఉర్దూ అకాడమీ 2026 సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ క్యాలెండర్‌ను విడుదల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. వారి సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మైనారిటీలకు న్యాయం చేయడంలో పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తోందని వెల్లడించారు.కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి టౌన్ ముస్లిం మైనారిటీ జనరల్ సెక్రటరీ సయ్యద్ బాషా మాట్లాడుతూ, ఉర్దూ అకాడమీ కార్యక్రమాలు ముస్లిం మైనారిటీల సాంస్కృతిక, విద్యా అభివృద్ధికి దోహదపడుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, ముస్లిం మైనారిటీ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం సాదాసీదాగా జరిగినప్పటికీ, ముస్లిం మైనారిటీ వర్గాల నుంచి మంచి స్పందన లభించింది.

# మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన దిశగా కూటమి ప్రభుత్వం

- సామాజిక సమానత్వానికి మార్గదర్శి మహాత్మా పూలే గారు.

- సమాజంలోని అసమానతలను రూపు మాపి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడటమే పూలె గారికి ఇచ్చే నిజమైన నివాళి.

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 10:

భారత సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. కుల వివక్ష లేని సమాజం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం పూలే చేసిన పోరాటం దేశ చరిత్రలో అజరామరమని ఆమె ఒక ప్రకటనలో కొనియాడారు. ముఖ్యంగా మహిళా విద్యే సామాజిక మార్పుకు మూలమని నమ్మిన పూలే, తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి.మహాత్మా పూలే ఆశయాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వెనుకబడిన మరియు బడుగు, బలహీన వర్గాల సర్వతోముఖాభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. బలహీన వర్గాలను వెన్నెముకగా భావించే కూటమి ప్రభుత్వం వారి ఆర్థిక మరియు రాజకీయ సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తూ పూలే కలలుగన్న సామాజిక సమానత్వ ఆశయ సాధనకు కృషి చేస్తుందన్నారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన మహాత్మా పూలే అడుగుజాడల్లో నడుస్తూ కోవూరు నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. సమాజంలోని అసమానతలను రూపు మాపి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడటమే మహాత్మా జ్యోతిరావు పూలే కి ఇచ్చే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు తెలిపారు.



# వేసవి కాలంలో తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకూడదు.

అంటూ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి.

నాయుడుపేట ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి.

స్వర్ణ సాగరం (నాయుడుపేట)ఏప్రిల్ 10.

ప్రస్తుత వేసవి దృష్ట్యా కావడంతో నాయుడుపేట మండలంలోని ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి అన్నారు.శుక్రవారం స్థానిక తిరుపతి జిల్లా నాయుడుపేట ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు.ఆ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమైనందున నాయుడుపేట మండల ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే అంటూ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని సూచించారు.వేసవిలో వ్యవసాయ పనులు లేనందువలన మండలంలోని అన్ని గ్రూపు సభ్యులకు ఉపాధి హామీ పనులు కల్పించి వారి జీవనోపాధికి చేయూతనందించాలని అన్నారు. మండలంలోని పెరికిలంపాటి కండ్రిగ,కమ్మవారిపాలెం,అరవ పెరిమిడి,పూడేరు,రామారెడ్డి కండ్రిగ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ చేసిన పంచాయతీ సర్పంచులకు మాజీ సర్పంచులకు శాలవాలు కప్పి, పూలమాలలు వేసి, ఘనంగా సన్మానించారు.ఐదేళ్లు పంచాయతీల అభివృద్ధికి వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె సురేష్ బాబు,డిప్యూటీ ఎంపీడీవో భువనేశ్వర్ శర్మ,ఎంఈఓ మునిరత్నం-2,ఏటిఓ భానుప్రియ రెడ్డి,పశువైద్యాధికారి డాక్టర్ గోవర్ధన్ రెడ్డి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు,సెక్రటరీలు,పలువురు ఎంపీటీసీ సభ్యులు,అధికారులు పాల్గొన్నారు.



## తొట్టంబేడు లో పంచాయతీ కార్యదర్శుల ఫీల్డ్ విజిట్,

లేఔట్లు, భవన అనుమతులు -

- అక్రమ నిర్మాణాలపై చర్యలకు శిక్షణ,

స్వర్ణసాగరం- తొట్టంబేడు,



గ్రామపంచాయతీ స్థాయిలో లేఔట్లు నిర్వహణ, భవన నిర్మాణ అనుమతులు, అనధికార లేఔట్ల నియంత్రణపై పంచాయతీ కార్యదర్శులకు ప్రాయోగిక అవగాహన కల్పించేందుకు తొట్టంబేడు మండలంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.మండల అభివృద్ధి అధికారి సురేంద్ర ఆధ్వర్యంలో, విస్తరణ శిక్షణ కేంద్రం సీనియర్ ఫ్యాకల్టీ మధుసూదన్, నాగేశ్వరరావు, హనుమంతరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. చిత్తూరు, తిరుపతి, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాలకు చెందిన 254 మంది గ్రేడ్-4, గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.ఆరు రోజుల శిక్షణలో భాగంగా నిర్వహించిన ఈ ఫీల్డ్ విజిట్‌లో లేఔట్ల అనుమతులు, భవన నిర్మాణ అనుమతులు, గ్రామపంచాయతీల పాత్ర, డిజిటలీకరణ విధానాలపై వివరించారు. ముఖ్యంగా టి ఎల్ పి , ఎఫ్ ఎల్ పి , లడీసీసీ అంశాలపై అవగాహన కల్పించారు.అక్రమంగా ఏర్పడిన లేఔట్లను గుర్తించడం, వాటిపై చర్యలు తీసుకోవడం, డ్రైనేజీ, స్ట్రీట్ లైటింగ్, పచ్చదనం, పార్కుల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. జిఓ ఎంఎస్ . నెంబర్. 275, 188, 03 అమలుపై కూడా వివరణ ఇచ్చారు.గ్రామపంచాయతీ చట్టం-1994 ప్రకారం భవన అనుమతుల జారీ విధానం, నిర్వహించాల్సిన రిజిస్టర్లు, ఆన్‌లైన్ ద్వారా అనుమతుల ప్రక్రియపై మార్గదర్శకాలు అందించారు. కార్యదర్శులను 8 గ్రూపులుగా విభజించి చర్చలు నిర్వహించారు.పంచాయతీ కార్యదర్శి హరిప్రియ గ్రామంలోని హాబిటేషన్లు, లేఔట్లను చూపిస్తూ ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. గ్రామంలో ఉన్న ఆరు లేఔట్ల నిర్వహణ, భవన అనుమతులపై వివరించారు.ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి అవగాహన లేకుండా సమర్థవంతమైన పరిపాలన సాధ్యం కాదన్నారు. ప్రజల మధ్య పని చేయడం ద్వారా అధికారులకు స్పష్టమైన అవగాహన వస్తుందని తెలిపారు.శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ విద్యారాం మాట్లాడుతూ, పుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా క్షేత్రస్థాయి అనుభవం కూడా అవసరమని చెప్పారు. కార్యక్రమానికి సహకరించిన ఎంపీడీవో సురేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బసవయ్యపాలెంలో పోషణ పక్వాడా ఘన ప్రారంభం,

పిల్లల ఆరోగ్యం--అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన!

స్వర్ణసాగరం -తొట్టంబేడు,



శ్రీకాళహస్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని తొట్టంబేడు మండలం బసవయ్యపాలెం అంగన్వాడి కేంద్రంలో "పోషణ పక్వాడా" కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఐసిడిఎస్ సీడీపీఓ శాంతి దుర్గ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మారియమ్మ, అంగన్వాడి టీచర్ రేవతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 9 నుంచి 23వ తేదీ వరకు కొనసాగే ఈ కార్యక్రమం ద్వారా చిన్నపిల్లల సమగ్ర అభివృద్ధి, పోషకాహారంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా అధికారులు తెలిపారు.పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు సమతుల్య ఆహారం, తల్లిదండ్రుల శ్రద్ధ కీలకమని వారు పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు మరియు 0--6 సంవత్సరాల చిన్నారుల పోషణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు.కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సందర్శనలు, పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు, పిల్లల ఎదుగుదల పర్యవేక్షణ, తల్లిదండ్రులతో చర్చలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజంలో పోషణపై చైతన్యం పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమలత, చైతన్య, నాగరాజు, అంగన్వాడి సహాయకురాలు రాణి, గ్రామస్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు ఎంఎల్ఏ నెలవల విజయ శ్రీ నాయుడుపేట పర్యటన వివరాలు.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 10.



సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు నెలవల విజయ శ్రీ నాయుడుపేట మండలంలో శనివారం అనగా ఏప్రిల్ 11 కు ఉదయం 10 గంటలకు నాయుడుపేట బస్టాండు మహాత్మ జ్యోతిరావు పూలే గారి 200వ జయంతి సందర్భంగా,పూలే గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధు లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, జయంతి వేడుకలను విజయవంతం చేయవలసిందిగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ గారి క్యాంప్ కార్యాలయం నుంచి తెలియజేశారు



# చరిత్రను తిరగరాసిన రణ్‌వీర్ సింగ్..

**రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన మొదటి బాలీవుడ్ సినిమాగా 'ధురంధర్ 2'**

బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో సరికొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, దర్శకుడు ఆదిత్య ధర్ రూపొందించిన భారీ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేటను కొనసాగిస్తూ సరికొత్త మైలురాయిని అధిగమించింది. గతంలో 'బాహుబలి 2', 'పుష్ప 2' వంటి చిత్రాలు అన్ని భాషల్లో కలిపి భారీ వసూళ్లు సాధించినప్పటికీ, కేవలం హిందీ వెర్షన్‌లోనే రూ.1000 కోట్ల నెట్ వసూళ్లను సాధించిన మొదటి భారతీయ చిత్రంగా 'ధురంధర్ 2' రికార్డు సృష్టించింది. ఈ ఘనత సాధించిన తొలి బాలీవుడ్ చిత్రంగా ఇది చరిత్రలో నిలిచిపోనుంది. ఈ సినిమా విడుదలైన నాటి నుంచే థియేటర్ల వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే. ట్రేడ్ అనలిస్టుల అంచనాలను తలకిందులు చేస్తూ, కేవలం 21 రోజుల్లోనే రూ.1041 కోట్ల నికర వసూళ్లను రాబట్టింది. ఇక ప్రపంచవ్యాప్తంగా గ్రాస్ వసూళ్ల విషయానికి వస్తే, ఈ చిత్రం ఇప్పటికే రూ.1665 కోట్ల మార్కును దాటి తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. 2025లో బ్లాక్‌బస్టర్ హిట్ సాధించిన 'ధురంధర్'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం, కథా బలంతో పాటు అబ్బురపరిచే యాక్షన్ సీక్వెన్స్‌లతో ప్రేక్షకులను కట్టిపడేసింది. రణ్‌వీర్ సింగ్ తన కెరీర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్‌కు తోడు, సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి దిగ్గజ నటుల కలయిక సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సారా అర్జున్, రాకేష్ బేడీ తమ నటనతో సినిమాకు వెన్నుముకగా నిలిచారు.



# మనకు దక్కాల్సినవి సరైన సమయం వచ్చినప్పుడే దక్కుతాయి..

మలయాళ ముద్దుగుమ్మ మమితా బైజు.. ప్రజెంట్ బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా ఆఫర్స్ అందుకుంటూ బిజీ లైఫ్ లీడ్ చేస్తుంది. ఆమె నటిస్తున్న వరుస ప్రాజెక్టులలో 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఒకటి. కోలీవుడ్ వర్సటైల్ యాక్టర్ సూర్య, సెన్సిబుల్ డైరెక్టర్ వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్టు సంబంధించిన షూటింగ్ ప్రజెంట్ శరవేగంగా జరుగుతున్నది. ఇందులో భాగంగానే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని సినిమాపై ఆసక్తికర కామెంట్స్ చేసింది మమిత. 'విశ్వనాథ్ అండ్ సన్స్ చిత్రంలో ఎంటర్‌టైన్మెంట్‌తో పాటు బలమైన ఎమోషనల్ కంటెంట్ కూడా ఉంటుంది. ఇది ఒక సంపూర్ణ వినోదాత్మక చిత్రంగా రూపొందగా.. ఈ చిత్రం ప్రేక్షకులకు పూర్తిస్థాయిలో ఎగ్జైట్‌మెంట్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుంది. నన్ను నమ్మండి.. ఈ సినిమా అద్భుతంగా ఉండబోతోంది' అని తెలిపింది. అలాగే తన సినీ ప్రయాణం గురించి మాట్లాడుతూ.. 'నేను మలయాళ చిత్రసీమలో నా ప్రయాణాన్ని ఒక సహాయ నటిగా ప్రారంభించాను. ఇప్పుడు ప్రధాన పాత్రల వైపు అడుగులు వేస్తున్నాను. ప్రతి విషయాన్ని దశలవారీగా ముందుకు తీసుకెళ్లడాన్ని నేను విశ్వసిస్తాను.. ఎందుకంటే మనకు దక్కాల్సినవి సరైన సమయానికి తప్పక మనల్ని చేరుతాయి' అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది మమిత.

## రావు బహదూర్' నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్



వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్నలేటెస్ట్ చిత్రం 'రావు బహదూర్'. 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ ఫస్ట్ లుక్, టీజర్ ఆధారంగా ఇది ఒక విభిన్నమైన పీరియడ్ డ్రామా అని, సత్యదేవ్ తన కెరీర్‌లో డిఫరెంట్ రోల్ చేస్తున్నారని అర్థం అవుతుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మేరకు ఓ కూల్ పోస్టర్ రిలీజ్ చేస్తూ.. 'ప్రేమకు అంకితం, ప్రేమ నుండే పుట్టిన గీతం 'ఓ సుందరి'.. 'రావు బహదూర్' నుంచి ఫస్ట్ సింగిల్ ఓ సుందరి ఏప్రిల్ 15న విడుదలవుతోంది' అని తెలిపారు. ఇక విడుదల చేసిన పోస్టర్‌లో హీరో అండ్ హీరోయిన్ లుక్ కూల్‌గా ఆకట్టుకుంటోంది. కాగా.. మహేష్ బాబు, నమ్రత సమర్పిస్తున్న ఈ చిత్రం క్షీణిస్తున్న కులీన వర్గాల నేపథ్యంతో సాగుతుంది. ఇందులో సత్యదేవ్‌తో పాటు దీప థామస్, ఆనంద్ భారతి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. 2026 సమ్మర్ టార్గెటా ఈ చిత్రం రిలీజ్‌కు సిద్ధం అవుతుండగా.. డేట్ త్వరలో ప్రకటించనున్నారు మేకర్స్.

# రాజశేఖర్ ఫిట్‌నెస్ సీక్రెట్



టాలీవుడ్ సీనియర్ హీరో రాజశేఖర్ ఈ మధ్యే తన సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టి వరుస సినిమాలతో ప్రేక్షకులను పలకరిస్తున్నాడు. కొంత కాలం క్రితం నితిన్ హీరోగా రూపొందిన ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ చిత్రంలో కీలకమైన పాత్రలో నటించి ప్రేక్షకులను అలరించాడు. ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ దగ్గర ఫెయిల్యూర్ అయింది. తాజాగా శర్వానంద్ ప్రధాన పాత్రలో రూపొందిన బైకర్ చిత్రంలో ఈయన శర్వానంద్ కి తండ్రి పాత్రలో నటించాడు. ఈ మూవీలోని రాజశేఖర్ పాత్రకు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ప్రస్తుతం రాజశేఖర్ వయస్సు 64 సంవత్సరాలు, అయినా కూడా ఈ సీనియర్ నటుడు ఎంతో ఫిట్‌గా, అందంగా కనబడుతున్నాడు. దాంతో ఈయన ఎలాంటి డైట్ పాటిస్తాడు అని తెలుసుకోవాలి అనే ఉత్సాహం జనాల్లో బాగానే ఉంది. తాజాగా రాజశేఖర్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అందులో ఆయన రోజు ఎలాంటి ఫుడ్ తీసుకుంటారు అనేది క్లియర్గా చెప్పుకొచ్చాడు. రాజశేఖర్ మాట్లాడుతూ... నేను రోజు తీసుకునే ఆహారం విషయంలో ఎక్కువ శాతం పండ్ల రసాలకు ప్రాముఖ్యత ఇస్తాను. రోజులో వాటిని ఎక్కువ మోతాదులో తీసుకుంటాను. కేవలం మంచి ఫుడ్ తీసుకోవడం మాత్రమే కాకుండా రోజులో కొన్ని గంటల పాటు వ్యాయామం కూడా చేస్తుంటాను. దాని ద్వారా కూడా మన శరీరం ఎంతో బాగుంటుందని, ఇలా మంచి డైట్, శరీరానికి తగిన ఎక్సర్సైజ్ రెండూ సమాన స్థాయిలో మెయింటెన్ చేయడం వల్లే తాను ఈ వయసులో కూడా అందంగా ఉన్నట్లు రాజశేఖర్ తాజాగా చెప్పుకొచ్చారు.

# రూ.10 కోట్లు పెడితే రూ.100 కోట్లు.. మలయాళంలో హిట్టు కొట్టిన తెలుగు నిర్మాత




మలయాళంలో రెండేళ్ల క్రితం సంచలన విజయం సాధించిన చిత్రాల్లో "వాళా" ఒకటి. కేవలం రూ.4 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ ఏకంగా రూ.40 కోట్లు వసూలు చేసింది. వాళా అంటే మలయాళంలో అరటి మొక్క అని అర్థం. అలాగే పనీపాటా లేకుండా తిరిగే సోమరులని కూడా అదే పేరుతో పిలుస్తారు. వాళా చిత్రానికి 'బయోపిక్ ఆఫ్ బిలియన్ బాయ్స్' అనేది ట్యాగ్‌లైన్ ఇచ్చారు.

**మలయాళంలో హిట్ కొట్టిన తెలుగు డైరెక్టర్**

2024లో వచ్చిన ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'వాళా 2' వచ్చింది. 'బయోపిక్ ఆఫ్ బిలియన్ బ్రోస్' అనేది ఉపశీర్షిక. ఈ రెండు భాగాలకు కథ అందించింది విపిన్ దాస్ ఒక్కరే అయినా.. దర్శకులు మాత్రం మారారు. మొదటి భాగానికి ఆనంద్ మీనన్ దర్శకత్వం వహించగా రెండో భాగాన్ని సవిన్ డైరెక్ట్ చేశాడు. సీక్వెల్‌కు రూ.10 కోట్ల బడ్జెట్ కేటాయించారు. తెలుగు నిర్మాత సాహు గారపాటి ఈ సినిమా నిర్మాతల్లో ఒకరిగా ఉన్నాడు.

**సెంచరీ కొట్టిన వాళా 2**

ఏప్రిల్ 2న విడుదలైన ఈ చిత్రం ఏకంగా సెంచరీ కొట్టింది. కేవలం వారం రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిపోవడం విశేషం. ఈ ఏడాది మన శంకరవరప్రసాద్‌గారుతో హిట్ అందుకున్న సాహు గారపాటి.. మూడు నెలల్లో వాళా 2తో మరో బ్లాక్‌బస్టర్ అందుకున్నాడు. కాగా వాళా మొదటి భాగం హాట్‌స్టార్‌లో మలయాళంతో పాటు తెలుగులోనూ అందుబాటులో ఉంది.



# వరుణ్ తేజ్ కొరియన్ కనకరాజు నుంచి ఫస్ట్ సింగిల్ ప్రోమో!

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' ఇండో–కొరియన్ నేపథ్యంలో హారర్–కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాను 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.